అంతర్జాతీయ సదస్సుకు ప్రొ.రోజారాణికి ఆహ్వానం

నవతెలంగాణ-ఓయూ



ఓయూ సైన్స్ కళాశాల జనటిక్స్ విభాగం సీనియర్ ప్రొఫెసర్ అనుపల్లి రోజా రాణికి అంతర్జాతీయ సదస్సుల్లో ప్రసంగించాలని ఆహ్వానం అందింది. జులై 19, 20వ తేదీల్లో జరిగే ప్రపంచ సెమినార్‌లో క్యాన్సర్ రీసెర్చ్ అండ్ థెరపీలో నోవేల్ డిస్కవరీస్ ఇన్ క్యాన్సర్ రీసెర్చ్ అండ్ ట్రీట్మెంట్ అనే అంశంపై ప్రసంగించనున్నారు. మే 2, 3 తేదీల్లో లండన్‌లో జరిగే ఎక్స్ ప్లోరింగ్ న్యూ ఫ్రాంటీయర్స్ ఇన్ బ్రెస్ట్ క్యాన్సర్ అండ్ తిరఫీస్ అనే అంశంపై ప్రొ.రోజారాణి ప్రసంగించనున్నారు. ఆమె గతంలో అమెరికాలో కూడా పరిశోధనలు చేశారు. అక్కడే జాబ్ చేశారు. ఇటీవలే నేచర్ జనరల్‌లో ఆమె పరిశోధన పత్రంను ఆమెదించారు. ఆమెను పలువురు అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

అంబర్‌పేట నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి

నవతెలంగాణ-అంబర్‌పేట



అంబర్‌పేట నియోజకవర్గం అభివృద్ధికి ముసరంబాగ్ బ్రిడ్జి, రిటైనింగ్ వాల్, డబుల్ బెడ్ రూం ఇండ్లు, ఫ్లై ఓవర్ బ్రిడ్జి పనుల ఆలస్యంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, తదితర అంశాల పైన మంత్రి కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఇటీవల బీఆర్ఎస్‌లో చేరిన పులిజల గెల్వయ్యను కేటీఆర్ అభినందించారు. రాబోయే రోజుల్లో మరోసారి బీఆర్ఎస్ జెండా ఎగరవేయాలనీ, భవిష్యత్తులో పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మధుసూదన్ రెడ్డి, దిలీప్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి







నవతెలంగాణ-ఓయూ

మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా తార్నాక



డివిజన్లోని లాలాపేట్ ఇసుక బావి వద్ద పూలే విగ్రహానికి నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి పూలమాల నివాళ్ల ర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సునీల్ ముదిరాజ్, నాగేశ్వర గౌడ్, ఎర్ర నాగరాజు, మంజరి వెంకటేష్, కృష్ణ స్వామి, శ్రీను, మంత్రి, రాజలింగం, అనసూయ, విజయ, మనమ్మ, సూర్య భాయ్, జాల్ల బాబు పాల్గొన్నారు.

బంజారాహిల్స్ : విద్యా అనే ఆయుధాన్ని కట్టడుగు వర్గాలకు చేరువచేసి ఆత్మగౌరవ పోరాటానికి విద్య ఆయుధమని విషయాన్ని తెలియపరిచిన సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే అని ప్రముఖ రాజకీయ నాయకులు కార్పొరేటర్లు అన్నారు. మంగళ వారం ఖైరతాబాద్ నియోజకవర్గంలోని వివిధ డివిజన్లో పరిధిలో ఆయన జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షులు రోహిన్ రెడ్డి, ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయారెడ్డి, బీఆర్ఎస్ ఖైరతాబాద్ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్ రెడ్డి, బీఎస్పీ ఖైరతాబాద్ ఇన్‌చార్జి రమేష్, కాంగ్రెస్



జూబ్లీహిల్స్ డివిజన్ అధ్యక్షులు కాటూరి రమేష్, ఖైరతాబాద్ మధుకర్ యాదవ్, మహేందర్ బాబు, సోమాజిగూడ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో ..

టీడీపీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఆరిఫ్, జూబ్లిహిల్స్ ఇన్‌చార్జి నర్సింలు, వెంకటేశ్వర కాలనీ ఇన్‌చార్జి బాలాజీ పాల్గొన్నారు.

అంబర్‌పేట : అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ఆధ్వర్యంలో మహత్మ జ్యోతి రావు పూలే ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబర్‌పేట కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు అధ్యక్షులు సిద్దార్థ ముదిరాజ్,



సీనియర్ నాయకులు లింగారావు, లవంగు ఆంజనేయులు, రచక ట్ల దేవేందర్, శ్రీనివాస్ గుప్తా, మహేష్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు. మాజీ మంత్రి సి.కృష్ణ యాదవ్, మాజీ కార్పొరేటర్ పద్మావతి దుర్గా ప్రసాద్ రెడ్డి, సీనియర్ నాయకులు తూర్పు రామచందర్, దడిగే జగన్, సోను, రాజు గుప్త పాల్గొన్నారు.

కేవీపీఎస్ ఆధ్వర్యంలో..

మహత్మ జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని కేవీపీఎస్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్ బాబు, రాష్ట్ర నాయకులు మహేందర్, సుబ్బారావు, రాములు, మోహన్, రఘు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

కాంగ్రెస్ ఓబీసీ సెల్ రంగ ప్రదీప్ గౌడ్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఓబీసీ సెల్ సాయి కిరణ్, శశి గౌడ్, శ్రీధర్ రెడ్డి, సాయిరాం, సునీల్‌గౌడ్, రోహన్‌గౌడ్, ఎడెల్లి విజయ్ పాల్గొన్నారు.

అలీ కేఫ్ చౌరస్తాలో..



మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా అంబర్‌పేట అలీ కేఫ్ చౌరస్తాలో గల జ్యోతిరావు పూలే విగ్రహం దగ్గర మాజీ రాజ్యసభ సభ్యులు వి.హనుమంతరావు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా టీపీసీసీ కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్ నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వకులాభరణం కృష్ణమోహన్, సీనియర్ నాయకులు పంజాల జ్ఞానేశ్వర్ గౌడ్, లక్ష్మణ్ యాదవ్, పోలినేని రామ్మోహన్ రావు, జమీల్ పాల్గొన్నారు.

గోల్నాక కార్పొరేటర్ ఆధ్వర్యంలో..

మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని



నివాళులర్పించిన గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్



గౌడ్, బీఆర్ఎస్ మాజీ ఇంచార్జి చిట్టేడి నరసింహారెడ్డి, నర్సింగ్ యాదవ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకుని నివాళులర్పించిన తెలంగాణ గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్స్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు ఎంబీ కృష్ణ యాదవ్, తెలంగాణ ఉద్యమకారుల సంఘం నాయకులు రూబీ స్టీవెన్ సన్, ఉప్పు సత్యనారాయణ, శశిధర్, రవీందర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ధూల్‌పేట్ : మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా లాల్ దర్వాజాలోని చార్మినార్ ప్రభుత్వ బీసీ బాలుర కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మాజీ అధికార



ప్రతినిధి ఎస్.పి.క్రాంతి కుమార్ పాల్గొని పూలే చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు జి.నవీన్ కుమార్, బి.వెంకటేష్, మొక్షిత్, హాస్టల్ విద్యార్థులు అభిరామ్, శివకుమార్, మనోజ్, గణేష్, రాకేష్, లక్ష్మణ్, సతీష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మెహిదీపట్నం : మహత్మ జ్యోతిబాపూలే జయంతిని సీఐటీయూ ఆధ్వర్యంలో నిలోఫర్ హాస్పిటల్ ఆటో ట్రాలీ స్టాండ్ వద్ద నిర్వహించారు. ఈ సభకు ఆటో యూనియన్ నాయకులు శ్యామ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అజయ్ బాబు, సీఐటీయూ నాంపల్లి జోన్ కన్వీనర్ సి.మల్లేష్, ఆవాజ్ నగర్ నాయకులు ఎండి అలీ, ఆటో యూనియన్ నాయకులు సురేష్ పాల్గొన్నారు.

సుల్తాన్‌బజార్ : మహత్మ జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా కుల అసమానత నిర్మూలనా పోరాట సమితి ఆధ్వర్యంలో



బీసీసీఈలో పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఆల్ ఇండియా కన్వీనర్ బండారి లక్ష్మయ్య, ప్రొఫెసర్ కె.శ్రీనివాసులు, రిటైర్డ్ ప్రొఫెసర్, ఉస్మానియా యూనివర్సిటీ, ప్రొఫెసర్ కె.వైరత్నం, ఇంద్రవెల్లి రమేష్, గన్నారపు సరోజన, గురుమిళ్ళ రాజు, జె.చక్రవర్తి, హెచ్.వెంకటయ్య, మోహనకృష్ణ, తంపుల మొగిలి, ఎస్.లక్ష్మయ్య రమేష్, అశోక్, రామచంద్రయ్య, మల్లేష్ పాల్గొన్నారు.

చైతన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



చైతన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఛత్రినాక చౌరస్తా వద్ద మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ సుశీల్ కుమార్, అల్లం భాస్కర్, రాజు యాదవ్, సత్యనారాయణ, చైతన్య యూత్ అసోసియేషన్ సభ్యులు సి.విజయ్ కుమార్, డశ్శు శివ, జి.కిరన్, నర్సింహ, అమర్‌నాథ్, సాయికిరణ్ షిండే, సాయికుమార్, శ్రావన్ పాల్గొన్నారు.

గుట్టుగా గంజాయి స్మగ్లింగ్

- ఏడుగురు నిందితుల అరెస్టు
- రూ.30లక్షల విలువగల 80కిలోల గంజాయి స్వాధీనం

నవతెలంగాణ-సిటీబ్యూరో



నగరంలో గుట్టుచప్పుడు కాకుండా గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న ముఠా గుట్టును హైదరాబాద్ నార్కొటిక్ ఎన్‌ఫోర్సుమెంట్ (హెచ్-ఎన్‌ఈడబ్ల్యూ) వింగ్ రట్టు చేసింది. ఏడుగురు నిందితులను అరెస్టు చేసిన పోలీసులు వారి నుంచి రూ.30లక్షల విలువగల 80 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పురాణాపూల్‌లోని డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ జీ.చక్రవర్తి వివరాలను వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పీ.పాండన్న, కే.సీతారామ్, కే.సుబ్బన్న, పీ.క్రిష్ణ మూర్తిల నుంచి వరంగల్‌కు చెందిన తేజావత్ కోటేష్ తక్కువ ధరలకు గంజాయిని కొనుగోలు చేస్తున్నాడు. 2018లో బస్సులల్లో గంజాయిని స్మగ్లింగ్ చేసేవాడు. 2022లో లారీని కొనుగోలు చేసిన నిందితుడు గుట్టుచప్పుడు కాకుండా గంజాయిని తీసుకొచ్చి హైదరాబాద్‌లోని ధూల్‌పేట్‌తోపాటు తదితర ప్రాంతాల్లో కావాల్సినవారికి, తెలిసిన వారికి గంజాయిని విక్రయించడం మొదలు పెట్టాడు. సమాచారం అందుకున్న పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు. అతనిచ్చిన సమాచారంతో వినియోగదరాలు, సరఫరా దారులను సైతం అరెస్టు చేసినట్టు డీసీపీ తెలిపారు. చాకచక్యంగా కేసును ఛేదించిన వారికి రివార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్లు పీ.రాజేష్, ఏ.సుధాకర్, ఎస్ఐ డానియేల్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ జిల్లా కార్యాయంలో జ్యోతిరావు పూలే జయంతి

నవతెలంగాణ-సిటీబ్యూరో



టీడీపీ హైదరాబాద్ జిల్లా కార్యాలయంలో జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. సికింద్రాబాద్ టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా జ్యోతిరావు పూలె చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. పూలే మహనీయుడని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన ప్రథమ సంఘసంస్కర్త అని కొనియాడారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల కిషోర్, ప్రధాన కార్యదర్శులు పి.బాల్‌రాజ్ గౌడ్, ఇన్ చార్జ్ బిల్డర్ ప్రవీణ్, కార్యనిర్వాహక కార్యదర్శి పెద్దోజు రవీంద్రాచారి, జి.యాదగిరిరావు, కట్టరా ములు, ఆర్.భాస్కర్, ఓ.వెంకటేష్, కె.చిరంజీవి, రాహుల్ యాదవ్, సుధాకర్, రవిగౌడ్, సత్యనారాయణ, మజ్జి యాదగిరి, జోగింధర్ సింగ్, చంద్రమోహన్ గౌడ్, బానుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

గ్లోబల్ వార్మింగ్‌ను అరికట్టడం అందరి బాధ్యత

- ఎస్ వరల్డ్ సేవ్ ఎర్త్ కార్యకర్త సందీప్ చౌదరి

నవతెలంగాణ-సిటీబ్యూరో



వాతావరణ మార్పు ద్వారా మానవ జాతికి ముప్పు సంభవిస్తుందని సేవ్ ఎర్త్ కార్యకర్త, ఎస్ వరల్డ్ క్లైమేట్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ సీఈవో సందీప్ చౌదరి అన్నారు. జూబ్లీహిల్స్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ నేపథ్యంలోనే గ్లోబల్ వార్మింగ్‌ను అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అనే ప్రచారాన్ని ప్రారంభించినట్టు తెలిపారు. ఇందుకు ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఎంతో ముఖ్యమన్నారు. శాస్త్రవేత్తల అభిప్రాయం ప్రకారం గ్లోబల్ వార్మింగ్ అనేది భయకరమైన సమస్య అనీ, ఈ సమస్యను పరిష్కరించకపోతే 2040 నాటికి భూమి అంతరించిపోతుందన్నారు. వాతావరణంలో ఏర్పడుతున్న మార్పుల వల్ల మానవ జాతి ప్రమాదంలో పడే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం అనేక సమావేశాలు నిర్వహించినా, వాగ్దానాలు చేసినా ఇంతవరకు ఎలాంటి ఖచ్చితమైన ఫలితాలు రాకపోవడం ఆందోళన కలిగిస్తుందన్నారు. ప్రధానంగా కార్బన్ వాడకాన్ని తగ్గించడంలోనైనా కృషి చేయాలన్నారు. ఇందుకోసం భూమిపై నివసించే ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా పర్యావరణ మార్పులను నియంత్రించడంలో కృషి చేయాలన్నారు. తమ అంకుర సంస్థ అయిన ఎస్ వరల్డ్ ఇదే విషయంపై పని చేస్తుందన్నారు. తమ సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటికే మొట్టమొదటి గృహ, వాణిజ్య నిర్మాణాలకు సంబంధించి కార్బను నివారించే గాజుతో కూడిన ఉత్పత్తులను సేవ్ ఎర్త్ మిషన్ కార్యక్రమంలో భాగంగా అందుబాటులోకి తీసుకొచ్చినట్టు తెలిపారు.

కాంగ్రెస్ ఎస్సీ సెల్ జాయింట్ కన్వీనర్‌గా సాయికిరణ్

నవతెలంగాణ-అంబర్‌పేట



కాంగ్రెస్ ఎస్సీ సెల్ జాయింట్ కన్వీనర్‌గా అంబర్‌పేట నియోజకవర్గానికి చెందిన ఎడెల్లి కిరణ్‌కి ఆ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మన్ ప్రీతం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సాయికిరణ్ మాట్లాడుతూ కాంగ్రెస్‌ను అధికారంలోకి తెచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తన నియమకానికి సహకరించిన పార్టీ పెద్దలు ప్రీతం, ఓబీసీ సెల్ చైర్మన్ మూర్తి శ్రీకాంత్ గౌడ్, కో-ఆర్డినేటర్ రంగ ప్రదీప్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రపంచంతో పోటీ పడేలా ఉన్నత విద్యావకాశాలు

- రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ-ఓయూ



ప్రతి తెలంగాణ బిడ్డ ప్రపంచంతో పోటీ పడేలా రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత విద్యావకాశాలను కల్పిస్తుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఇందుకు సీఎం కేసీఆర్ విద్యారంగంపై ప్రత్యేకంగా దృష్టి సారించాం ని గుర్తు చేశారు. విభిన్న రంగాల్లో ఆణిముత్యాలను అందించిన ఉస్మానియా విశ్వవిద్యాలయ అభివృద్ధికి అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ఇంజినీరింగ్ వసతిగృహ సముదాయానికి హెూంశాఖ మంత్రి మహమూద్ ఆలీతో కలిసి మంగళవారం శంకుస్థాపన చేశారు. రూ.39.50 కోట్లతో 500 మంది విద్యార్థులకు సరిపోయేలా హాస్టల్ భవన నిర్మాణం చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. సీఎం కేసీఆర్ విద్యారంగానికి ఏటికేడు బడ్జెట్‌లో నిధులు పెంచుతున్నారని హెూంశాఖ మాత్యులు మహమూద్ ఆలీ అన్నారు. కేవలం ఆరు నెలల వ్యవధిలోనే మౌళిక వసతుల కల్పన కోసం రూ.113 కోట్లతో ఓయూలో అభివృద్ధి పనులు చేపట్టామని వివరించారు. విద్యారంగంలో మౌళిక వసతుల కల్పన కోసం విద్యాశాఖ మంత్రి కష్టపడి పని చేస్తున్నారని ప్రశంసించారు. ఓయూలో ఏడాది వ్యవధిలో ఎప్పుడూ లేని విధంగా పెద్దఎత్తున మౌళిక వసతుల కల్పన జరుగుతోందని ఓయూ వీసీ ప్రొ.రవీందర్ వెల్లడించారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో సముచిత నిధులు సమకూరుస్తోందన్నారు. గిరిజన సంక్షేమశాఖ నుంచి మరో రెండు విద్యార్థుల వసతి గృహాల నిర్మాణం కోసం రూ.40 కోట్లు మంజూరు అయ్యాయనీ, త్వరలోనే పనులు ప్రారంభిస్తామని వివరించారు. అనంతరం ఓయూ ఎస్సీ, ఎస్టీ సెల్, బీసీ సెల్, మైనారిటీ సెల్ నిర్వహిస్తున్న మహనీయుల జయంతి ఉత్సావాల పోస్టర్‌ను మంత్రులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ సురభి వాణీదేవి, రావుల శ్రీధర్‌రెడ్డి, తెలంగాణ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొ.లింబాద్రి, రిజిస్ట్రార్ ప్రొ.పి.లక్ష్మీనారాయణ, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొ.శ్రీరాం వెంకటేష్, ప్రొ.జి.మల్లేశం, ప్రొ.మంగు, ప్రొఫెసర్ నవీన్, డాక్టర్ చలమల్ల వెంకటేశ్వర్లు ఆయా విభాగాల డైరెక్టర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమానికి కృషి : ఎమ్మెల్యే కాలేరు



నవతెలంగాణ-అంబర్‌పేట

అన్ని వర్గాల సంక్షేమానికి కృషి రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. మంగళవారం అంబర్ పేట డివిజన్ పరిధిలోని ఓవైసీ నగర్ మసీద్ ఈ లతీఫా వద్ద రంజాన్ తోఫాలను అంబర్ పేట డివిజన్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాదీ కులమతాలకు అతీతంగా అన్ని పండుగలకు కానుకలను ఇస్తుందన్నారు. ముస్లిం సోదరులకు రంజాన్ మాసంలో కానుకలను అందిస్తున్నామని తెలిపారు. పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మసీదు కమిటీ పెద్దలు ఖలీల్, బాబా బాయ్, జమీల్, మొయిన్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సిద్దార్థ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి జాఫర్, అధికార ప్రతినిధి మహేష్ ముదిరాజ్, అతిక్, సలీం, రఫిక్, జమీల్, మహేష్ గౌడ్, శ్రీనివాస్ గుప్తా, హైమద్, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వైద్య సేవలను అందుబాటులోకి తీసుకొస్తాం

నవతెలంగాణ-ముషీరాబాద్



పేదలకు నాణ్యమైన విద్య, వైద్యంతో పాటు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పైడి రాకేష్ రెడ్డి ఫౌండేషన్ పని చేస్తోందని పైడి రాకేష్ రెడ్డి తెలిపారు. బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్కు సమీపంలో జీజీ హాస్పిటల్ ట్రస్ట్ సహకారంతో పైడి రాకేష్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం హాస్పిటల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పైడి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ పేదలకు ఒక్క రూపాయికే ఓపీ సేవలు అందించడంతో పాటు డయాగ్నస్టిక్స్‌పై 50 శాతం, మందుల కొనుగోలుపై 20 నుంచి 50 శాతం వరకూ రాయితీ ఇవ్వనున్నట్టు చెప్పారు. పైడి రాకేష్ రెడ్డి ఫౌండేషన్ హాస్పిటల్‌లో ఆర్థోపెడిక్, గైనకాలజీ, చిల్డ్రన్ స్పెషలిస్ట్, జనరల్ సర్జన్‌తోపాటు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. రానున్న రోజుల్లో తిరుపతి, వైజాగ్ ప్రాంతాల్లో కూడా రూ.1కే ఓపీ సేవలను ప్రారంభించనున్నట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్, కార్పొరేటర్ రవిచారి, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు ముఠా జైసింహ, బీఆర్ఎస్ గ్రేటర్ నాయకులు ఎమ్మెన్ శ్రీనివాస్, బీఆర్ఎస్ రాంనగర్ డివిజన్ అధ్యక్షులు రావులపాటి మోజన్లు పాల్గొని అభినందనలు తెలియజేశారు. రాకేష్ రెడ్డి ఫౌండేషన్ డైరెక్టర్ పైడి సుచరిత రెడ్డి, జీజీ చారిటీ హాస్పిటల్ చైర్మన్ గంగాధర్‌గుప్తా,తదితరులు పాల్గొన్నారు.

అందరం ఏకమై ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకుందాం



నవతెలంగాణ-అంబర్‌పేట

అందరం ఏకమై ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకుందాం అని బీఆర్ఎస్ అంబర్‌పేట నియోజకరవ్గ ఇన్‌చార్జి ఎడ్ల సుధాకర్ పిలుపునిచ్చారు. మంగళవారం 6 నెంబర్ ఎక్స్ రోడ్డులోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు పులి జగన్, పద్మావతి దుర్గ ప్రసాద్ రెడ్డి, గరిగంటి రమేష్, ఎక్కాల కన్నా, తోలుప [illegible]నూరి కృష్ణ గౌడ్ తో కలిసి ఆయన మాట్లాడారు. ఏమైనా విభేదాలు వస్తే అందరం కలిసికట్టుగా సామరస్యంగా పరిష్కరించుకోవాలి కానీ బహిరంగంగా విమర్శలు చేసుకోకూడదన్నారు. రాబోయే రోజుల్లో అంబర్‌పేట నియోజకవర్గంలో జెండా ఎగరేయాలన్నారు. బీఆర్ఎస్ ఆత్మీయ సమావేశాలకి సీనియర్లను పట్టించుకోవడం లేదన్నారు. పార్టీలో అందరు నాయకులు, కార్యకర్తలను కలుపు కుని ఆత్మీయ సమ్మేళనం నిర్వహించాలన్నారు. త్వరలోనే మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసి పార్టీ అబి. వృద్ధి, భవిష్యత్తులో తీసుకుపోయే నిర్ణయాల గురించి చర్చిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకు లు నాగేష్‌గౌడ్, చందర్ చారి, జనార్ధన్, రాహుల్ పాల్గొన్నారు.

ఆహారపు అలవాట్లు, జీవనశైలిలో మార్పులు అవసరం

నవతెలంగాణ-బంజారాహిల్స్



గర్భిణులు వారి ఆహారపు అలవాట్లు జీవనశైలి విధానాన్ని మార్చుకోవాలనీ, వారి శ్రేయస్సు కోరి లోపాముద్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద మహిళలకు ఉచితంగా ప్రసవాలు నిర్వహించనున్నట్టు ట్రస్ట్ చైర్ పర్సన్ మాధవి లత తెలిపారు. సోమవారం బంజారాహిల్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె వివరాలను వెల్లడించారు.పేదరికం కారణంగా ఏ ఒక్క మహిళ ప్రసవం కోసం యాతన పడకూడదనే ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్టు చెప్పారు. ఈ కార్యక్రమానికి విరించి హాస్పిటల్ వైద్యులు సహాయ సహకారాలు తీసుకోవడంతో పాటు స్వచ్ఛంద సంస్థ తోడ్పాటును తీసుకుంటామని చెప్పారు. నగరంలోని పాతబస్తీతో పాటు పేదలు అధికంగా నివసించే ప్రాంతాల్లో పర్యటించి అవసరమైన వారిని గుర్తించి వారికి మొదటి కాన్పు పూర్తి ఉచితంగా చేస్తామని చెప్పారు. ఈ ఏడాది 1008 మందికి చేయాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నట్టు చెప్పారు.

నాణ్యతా లోపం ఉండరాదు : కార్పొరేటర్

నవతెలంగాణ-బంజారాహిల్స్



నాణ్యతా లోపం లేకుండా పనులను అనుకున్న సమయంలో పూర్తి చేయాలని జూబ్లీహిల్స్ డివిజన్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్‌లో నూతన సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవసరం ఉన్న చోట సిసి రోడ్డు పనులను చేపడుతామన్నారు. రూ.25 లక్షలతో చేపడుతున్న పనులను స్థానిక బస్తీ ప్రజలకు ఇబ్బంది కలగకుండా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అబ్దుల్ ఘని, రమేష్, శేఖర్, మహేష్, రహీం, హనీఫ్, జీహెచ్ఎంసీ అధికారులు ఏఈ వెంకటేష్, వాటర్ డిపార్ట్మెంట్ అధికారులు, మేనేజర్ పవన్,స్ట్రీట్ లైట్స్ డిపార్ట్మెంట్ అధికారులు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఒలంపియాడ్ పరీక్షల్లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ అదరహో..

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ (ఇంటో) పరీక్షల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ డివిజన్, చింతల్ బ్రాంచ్ శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు అత్యద్భుత ప్రతిభ కనబరిచి అదరహో అనిపించారని పాఠశాల ఏజీఎం శివరామకృష్ణ అన్నారు. ఈ పోటీ పరీక్షల్లో సత్తా చాటిన 251 మంది విద్యార్థులకు పాఠశాల క్యాంపస్ హాల్‌లో ఆర్ఐ పద్మజ, ప్రిన్సిపాల్ బోయపాటి భార్గవితో కలిసి బహుమతులను ప్రధానం చేసి విద్యార్థులను అభినందించారు. ఇదే స్ఫూర్తి కొనసాగిస్తూ పాఠశాల, జిల్లా, రాష్ట్ర, స్థాయిలో రాణించాలని విద్యార్థులను ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కో-ఆర్డినేటర్ మురళీకృష్ణ, డీన్ ప్రసాద్, సి.బ్యాచ్ ఇన్‌చార్జి రమేష్, పాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి

నవతెలంగాణ-సిటీబ్యూరో



మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతిని పురస్కరించుకుని మంగళవారం హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తరతరాలుగా దోపిడికి, నిర్లక్ష్యానికి, అణిచివేతకు గురైన ప్రజలకు దిక్సూచిగా మహాత్మా జ్యోతిబా పూలే తన జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో సూర్యలత, డిప్యూటీ కలెక్టర్ సంతోషి, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

భావి తరాలకు నిత్య స్ఫూర్తి ఫూలే

- జీహెచ్ఎంసీ కమిషనర్ డీ.ఎస్.లోకేష్ కుమార్

నవతెలంగాణ-సిటీబ్యూరో

సమ సమాజ స్థాపనలో భావితరాలకు నిత్య స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన మహాత్మ జ్యోతిరావు గోవిందరావు పూలేను ఆదర్శంగా తీసుకోవాలని జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేష్ కుమార్ అన్నారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులు పొందటానికి ఒక సొసైటీని ఏర్పాటు చేసిన



మహనీయుడన్నారు. విద్యా అవశ్యకతను ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేసి సమర్థించిన మొదటి సంస్కర్తగా పేరుగాంచారని తెలిపారు. సమానత్వం కోసం ఎనలేని కృషి చేశారని నేటి తరం ఆ మహనీయుని ఆశయ సాధనకు కృషి చేసినప్పుడే వారు చేసిన కృషికి సార్థకత ఉంటుందని కమిషనర్ పేర్కొన్నారు ఆయా విభాగాల హెచ్.ఓ.డీలు, సీసీపీ దేవేందర్ రెడ్డి, అడిషనల్ కమిషనర్ బి.కృష్ణ, జయరాజ్ కేనడి, సరోజ, అకౌంట్ ఎగ్జామినేర్ వెంకటేశ్వర్ రెడ్డి, సెక్రెటరీ లక్ష్మి, సీపీఆర్ఓ మహమ్మద్ ముర్తుజ, ఎ.ఎం.సీ.కే. వెంకటరమణ, జీవన్ కుమార్, పీఆర్ఓ పద్మ తదితరులు పాల్గొన్నారు.

అంగన్ వాడీ కేంద్రానికి మరమ్మత్తులు

నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని నూతన్ కల్ గ్రామంలో సర్పంచ్ చిన్నోళ్ల కవిత జీవన్ ఆధ్వర్యంలో సైగల్ ఫౌండేషన్ వారి సహకారంతో అంగన్వాడీ కేంద్రానికి మరమ్మత్తులు చేసి చిన్నపిల్లలు ఆడుకోవడానికి పరికరాలను అందజేసినట్లుగా సర్పంచ్ చిన్నోళ్ల కవిత జీవన్ తెలిపారు. గ్రామంలో నాలుగేండ్లుగా దాతల సహకారంతో అనేక అభివృద్ధి పనులు చేపట్టనట్టు తెలిపారు. అనంతరం గర్భిణులు, బాలింతలకు మహిళలకు, రుతు ఆరోగ్య పరిశుభ్రత గురించి అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సైగల్ ఫౌండేషన్ ప్రతినిధులు షఫీ, స్వాతి, బాలరాజు, అంగన్వాడీ సిడిపివో ఉదయశ్రీ, సూపర్వైజర్ హైమావతి, పిఏసిఎస్ చైర్మన్ సద్ది సురేష్ రెడ్డి, మండల



కో-ఆప్షన్ సభ్యురాలు రుక్సానా యూనిస్ పాషా, ఉప సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, వార్డు సభ్యులు యూనిస్ పాషా, పద్మారావు, మమతా మహేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శరత్ కుమార్, అంగన్వాడీ టీచర్లు పోచమని, ఉదయశ్రీ, ఆశ వర్కర్ బాలమణి తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిబాఫూలే జయంతి



నవతెలంగాణ-గద్దిరిగుట్ట

బ్రాహ్మణ, క్షత్రియులకే కాకుండా సబ్బండ వర్ణాల ప్రజలకు విద్యనందించిన మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే అని సీపీఐ మండల కార్యదర్శి ఈ.ఉమా మహేష్ అన్నారు. మహాత్మ జ్యోతిబా పూలే జయంతి పురస్కరించుకుని మంగళవారం జగద్గిరి గుట్ట సీపీఐ కార్యాలయ ప్రాంగణంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్, రాష్ట్ర నాయకులు



ఏసురత్నం, మండల సహాయ కార్యదర్శి దుర్గయ్య, ఏఐటీయూసీ అధ్యక్షుడు ఉజ్జిని హరినాథ్ రావు, సీపీఐ నాయకులు సహదేవ్ రెడ్డి, చర్లపల్లి రాములు, ముసలయ్య, వెంకటేష్, మల్లేష్, చంద్రయ్య, ఇమామ్, యాదగిరి, సామెల్ పాల్గొన్నారు.

దుండిగల్ : హక్కుల పోరాట సమితి దుండిగల్ మండల అధ్యక్షుడు ఇందారపు ఎల్లయ్య ఆధ్వర్యంలో సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మంగళవారం గండి



మైసమ్మ చౌరస్తా వద్దపూలే చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సీహెచ్ మురళి, దళిత హక్కుల పోరాట సంఘం సభ్యులు ఇందారపు నవీన్, సాయిలు, జావేద్, కావలి మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి : మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా తెలంగాణ బీసీ వికాస్ సమితి రాష్ట్ర అధ్యక్షులు బాశెట్టి నరసింగరావు ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు తేళ్ల హరికృష్ణ అధ్యక్షతన పూలే జయంతిని కూకట్‌పల్లి, మూసాపేట్, అంజయ్యనగర్ చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమానికి కూకట్‌పల్లి బీఆర్ఎస్ సీనియర్ యువ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు హాజరై నివాళులు అర్పించారు.

కుత్బుల్లాపూర్ : సీపీఐ(ఎం), సీపీఐ ఆధ్వర్యంలో షాపునగర్ రైతు బజార్ దగ్గర మంగళవారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం), సీపీఐ మండల



కార్యదర్శులు కీలుకాని లక్ష్మణ్, ఉమామహేష్, నాయకులు కామ్రేడ్ సత్యం, బీరప్ప, దేవదానం, స్వాతి, అశోక్ రెడ్డి, సుంకిరెడ్డి, రాము, తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ : షాపూర్‌నగర్‌లో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్, సహాయ కార్యదర్శి రాము, సీపీఐ నాయకులు అశోక్ రెడ్డి, నరసింహారెడ్డి, కనకయ్య, సీపీఐ(ఎం) నాయకులు సత్యం, బీరప్ప, దేవదానం పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ : ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, దళిత సంఘాల



ఐక్యవేదిక కమిటీ ఆధ్వర్యంలో సూరారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ భవనంలో మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని వారి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు బూదాల విజయభాస్కరరావు, కాటం దేవయ్య, హనుమకొండ ప్రేమ్ కుమార్, సిలు వేరు శ్రీనివాస్, భూరు రవి రాస మల్ల యాదగిరి, మట్టా నర్సింలు, దొంతుల బిక్షపతి, సాంబ ఆర్టిఐ రంగారావు, ప్రసాద్ శ్రీనివాస్, మహిళా నాయకురాలు రాణి, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి : మహాత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయంలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు అనంత నాగరాజు, ఓబీసీ అధ్యక్షుడు దిలీప్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్షణపల్లి సూర్యారావు, బీజేపీ సీనియర్ నాయకుడు నాయినేని సూర్యప్రకాష్ రావు, నాయినేని పద్మారావు, వడ్డేపల్లి రాజేశ్వరరావు, యంజాల పద్మయ, చౌదరి ధర్మారావు, రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు చేదురుపల్లి శ్రీనివాస్ గౌడ్, డివిజన్ నాయకులు



ఈరంటి సాయికుమార్, చెరుకూరి మహేష్, జంగంపల్లి సాయి, కట్ట శంకర్ రెడ్డి, కృష్ణప్రియ, రాఘవేందర్, రమణారెడ్డి, శ్రీధర్, అఖిల్ పాల్గొన్నారు.

కూకట్‌పల్లి : మహాత్మ జ్యోతి రావు పులే జయం సందర్భంగా తెలంగాణ బీసీ వికాస్ సమితి రాష్ట్ర అధ్యక్షులు బాశెట్టి నరసింగరావు ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు తేళ్ల హరిక్రిష్ణ అధ్యక్షతన కూకట్ పల్లి, మూసాపేట్, అంజయ్య నగర్ చౌరస్తాలో నిర్వహించిన మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి వేడుకలకు పీసీసీ సభ్యులు డా. సత్యం శ్రీరంగం హాజరై ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తూము వేణు, క్రిష్టా రాజ్ పుత్, నర్సింహా యాదవ్, సురేష్, శేఖర్ గౌడ్, పాండు పాల్గొన్నారు.





జీడిమెట్ల 132 డివిజన్ పరిధిలో ఎమ్మెల్యే పర్యటన



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

జీడిమెట్ల 132 డివిజన్ పరిధిలో " ప్రగతి యాత్ర " లో భాగంగా 41వ రోజు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పర్యటించారు. ఈ సందర్భంగా జయరాం నగర్, రుక్మిణి ఎస్టేట్, మహా నగర్ కాలనీల్లో పాదయాత్ర చేస్తూ పూర్తి చేసిన అభివృద్ధి పనులను పరిశీలించారు. మిగిలి ఉన్న సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, పార్క్ అభివృద్ధి, పారిశుధ్య నివారణ వంటి పనుల గురించి తెలుసుకుని ప్రజలకు ఇబ్బంది లేకుండా వేగంగా వాటిని పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అక్కడే ఉన్న సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. గతంలో అనేక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న తమ ప్రాంతంలో రోడ్లు, డ్రైనేజీ ,మంచినీటి వసతులు కల్పించినందుకు ప్రజలు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికి, సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు, బస్తీ కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.



శాశ్వత వాటర్ ప్యూరిఫైర్ ప్రారంభం

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

జీడిమెట్ల 132 డివిజన్ పరిధిలోని జయరాం నగర్ హెచ్‌పీ పెట్రోల్ పంపులో ఉచితంగా ప్రజల దాహార్తిని తీర్చడానికి నూతనంగా ఏర్పాటు చేసిన శాశ్వత వాటర్ ప్యూరిఫైర్‌ను మంగళవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద ప్రారంభించారు. ఈ సందర్భంగా సేవా కార్యక్రమానికి ముందుకు వచ్చిన నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు దొంగల అరెస్టు

నవతెలంగాణ-కూకట్‌పల్లి



రాత్రి వేళల్లో తాళాలు వేసి ఉన్న ఇండ్లే లక్ష్యంగా తాళాలు పగలగొట్టి దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగలను కూకట్‌పల్లి పోలీసులు అరెస్టు చేశారు. వివరాలను మంగళవారం కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ లో ఏసీపీ చంద్రశేఖర్ వెల్లడించారు మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం, వెల్మకన్య గ్రామానికి చెందిన శ్యాం కుమార్ కూకట్‌పల్లిలోని బాలకృష్ణ నగర్‌లోని గుడిసెల్లో నివసిస్తూ ఉంటాడు. తన చిన్న నాటి స్నేహితుడు మధుకుమార్‌తో కలిసి కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో తాళం వేసి ఉన్న మూడు ఇండ్లనే లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడ్డారు. కూకట్‌పల్లి బస్‌స్టాప్‌లో చోరీ సొత్తును విక్రయించటానికి ప్రయత్నిస్తున్న క్రమంలో కూకట్‌పల్లి క్రైమ్, సీసీ పోలీసుల చేతికి చిక్కారు. అదుపులోకి తీసుకున్న పోలీసులు తమదైన శైలిలో విచారించడంతో వివరాలు మొత్తం చెప్పాడు. వారి వద్ద నుంచి సుమారు రూ. 4 లక్షల విలువ గల 7 తులాల బంగారు ఆభరణాలు, కేజీ వెండి ఆభరణాల వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరిని కోర్టులో హాజరుపరుచనున్నట్లు ఏసీపీ చంద్రశేఖర్ తెలిపారు. ఈ సమావేశంలో కూకట్ పల్లి ఇన్‌స్పెక్టర్ నర్సింగ్ రావు, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పేద ముస్లింలకు రంజాన్ తోఫా అందజేత

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని సూరారం కాలనీ, రాజీవ్ గృహకల్పలో అన్ని మసీదుల్లోని పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా కానుకలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ముస్లిం కుటుంబాలకు సహాయం చేయడం ఎంతో సంతృప్తిని ఇస్తుందన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ రంజాన్ మాసంలో పేద ముస్లింలకు రంజాన్ తోఫా అందిస్తున్నట్టు తెలిపారు. సుభాష్



నగర్ డివిజన్లోని అర్హులైన లబ్దిదారులందరికీ అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ముస్లిం కమిటీ సభ్యులు, యూసుఫ్, ప్రభాకర్, సలీం, హుస్సేన్, తిరుపతి, విజయ్, శివ గౌడ్, కైసర్ పాషా, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

మైనారిటీ ప్రజల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి అన్నారు. ముస్లిం సోదరులకు రంజాన్ దుస్తుల కిట్లను సుభాష్ చంద్రబోస్ నగర్ మసీద్ ఈ నూర్ మసీదులో మత పెద్దల సమక్షంలో పంపిణీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్ కేటాయించి అన్ని విధాలుగా సీఎం కేసీఆర్ వారి అభ్యున్నతికి పాటుపడుతున్నారన్నారు. కార్యక్రమంలో సీనియర్ మైనారిటీ నాయకులు సయ్యద్ జహంగీర్, నవాబ్, శ్రీను, నరసింహ, తారాసింగ్, హాసన్‌ఖాన్, షేక్ సలీం, సయ్యద్ ఆకిఫ్, మొహమ్మద్ నయీమ్, మొహమ్మద్ యధుల్, అబ్దుల్ రజాక్, అబ్దుల్ అజీజ్, ఖాజా, బాబా, ఖాదర్, బర్హాన్ పాల్గొన్నారు.

పటేల్‌కుంట పార్క్ అభివృద్ధి పనుల పరిశీలన

నవతెలంగాణ-కూకట్‌పల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని, పటేల్ కుంట పార్క్ అభివృద్ధి పనులను, డీఈ వెంకటరమణ, ఏఈ సంధ్యతో కలిసి పరిశీలించిన వివేకానంద నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, చెన్నయ్య, వెంకటేశ్వర్లు, వెంకట్రావు, ప్రకాష్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో విద్యార్థిని మృతి

- మరో ఇద్దరికి గాయాలు



నవతెలంగాణ-జవహర్‌నగర్

రోడ్డు ప్రమాదంలో విద్యార్థిని మృతి చెందిన ఘటన జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. జవహర్ నగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం... జవహర్‌నగర్ కార్పొరేషన్ లోని ఫైరింగ్ కట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో షేక్ అమినీ(14) 8వ తరగతి చదువుతోంది. స్కూలు నుంచి నడుచుకుంటూ ముగ్గురు విద్యార్థులు ఇంటికి వచ్చే క్రమంలో మార్కెట్ గల్లీ సమీపంలోకి రాగానే వేగంగా దూసుకొచ్చిన వేగనార్ కారు వారిని వెనక నుంచి ఢీకొట్టింది. తీవ్ర గాయాలపాలైన విద్యార్థులను వెంటనే ఆస్పత్రికి తరలించారు. అయితే షేక్ అమినీ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందగా, మరో ఇద్దరు విద్యార్థులకు గాయలయ్యాయి. ఈ మేరకు తండ్రి మునీరుద్దీన్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

'మహిళోద్ధరణకు కృషి చేసిన మహనీయుడు పూలే'



నవతెలంగాణ-కంటోన్మెంట్

బోయినపల్లి సౌజన్య కాలనీలో గల క్యాంపు కార్యాలయంలో పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకుడు ముప్పిడి మధుకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మర్రి రాజశేఖర్ రెడ్డి, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, బోర్డు మాజీ సభ్యురాలు నళిని కిరణ్‌లు పూలే విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. మహిలోద్ధరణకు పూలే కృషి చేశారన్నారు. రాజు సింగ్ , ప్రభాకర్, రమణ రెడ్డి , ఫాయిం బాయి, ప్రవీణ్ యాదవ్, సురేష్, మంజుల , భాగ్య రెడ్డి, వసంత, లక్ష్మి, లతోపాటు కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన ఆశా వర్కర్లు, మెప్మా వాలెంటర్లు , బీఆర్ఎస్ నాయకులు, వివిధ కాలనీల ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం బీఆర్ఎస్ కంటోన్మెంట్ నియోజకవర్గం ఇన్‌చార్జిగా నియమితులైన మర్రి రాజశేఖర్ రెడ్డిని ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

జ్యోతిరావు పూలే సేవలు మరువలేనివి

- మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహారెడ్డి



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

జ్యోతిరావు పూలే సేవలు మరువలేనివని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహారెడ్డి అన్నారు. పూలే 197వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో బి .సి సంక్షేమ శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి ఉత్సవాలకు అదనపు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జ్యోతిరావుపూలే ముఖ్యంగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారన్నారు. ఆడ వాళ్లు చదువుకోవాలని, చదువు వల్లనే ఈ సమాజం లో ఆడపిల్లలకు భరోసా ఉంటుందని భావించి ఆ రోజుల్లోనే స్త్రీ విద్య కోసం పాటుపడ్డారన్నారు. జ్యోతి బాపూలే తన భార్యను మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా తయారు చేశారని గుర్తు చేశారు. మహాత్ముల జీవిత చరిత్రలను తెలుసుకొని వారి అడుగుజాడల్లో నడిస్తే మన జీవితాలకు సంతృప్తి కలుగుతుందని, వారి జీవిత ఆశయాలను నెరవేర్చడంలో నలుగురికి సహాయపడే అవకాశం కలుగుతుందని తెలిపారు. బీసీ సంక్షేమ శాఖ అధికారిణి జాన్సీ రాణి, లా ఆఫీసర్ చంద్రావతి, కలెక్టరేట్ ఏఓ వెంకటేశ్వర్లు, కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులు వి. వెంకట నర్సయ్య, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు బి. రమేష్ దారి, యం.బి.సి.సంఘం కన్వీనర్ యస్.భాస్కర్ ప్రజాపతి, జిల్లా బి.సి. ప్రతినిధులు, జిల్లా అధికారులు, బి.సి. సంక్షేమ వసతి గహాల అధికారులు, వెనుకబడిన తరగతుల అభివద్ధి శాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

డ్రయినేజీ సమస్య పరిష్కారానికి కృషి

- కార్పోరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్



నవతెలంగాణ-నాచారం

నాచారం డివిజన్ పరిధిలోని నాచారం ఓల్డ్ విలేజీలో నెలకొన్న డ్రయినేజీ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తెలిపారు. మంగళవారం నాచారం ఓల్డ్ విలేజ్ భర్త సమాజం సమీపంలో డ్రయినేజీ పొంగిపొర్లుతుందని స్థానికులు తెలిపిన ఫిర్యాదు మేరకు సీవరేజ్ సూపర్వైజర్ రాకేష్‌తో కలిసి పర్యటించి డ్రయినేజీ సమస్యను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ తక్షణమే డ్రయినేజీ సమస్యకు పరిష్కారం చూపాలని ఆదేశించారు. నాచారం ఓల్డ్ విలేజిలో భూగర్భ డ్రయినేజీ నిర్మాణం చేసేంతవరకు ఏ చిన్న సమస్య వచ్చినా తక్షణమే పరిష్కరించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం నాచారం సీనియర్ సిటిజన్ అసోసి యేషన్ ప్రతినిధులు కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ కు కృతజ్ఞతలు తెలిపారు. స్థానికులు ప్రేమ్ కుమార్, సాయి బాబా, ఎల్లేష్, బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్, కట్ట బుచ్చి గౌడ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పూలే ఆశయాల సాధనకు కేవీపీఎస్ జన జాతరలు

- కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు



నవతెలంగాణ-కాప్రా

సామాజిక విప్లవ స్ఫూర్తి ప్రదాత జ్యోతిరావుపూలే ఆశయ సాధన కోసం ఏప్రిల్ 15 నుంచి జరిగే పూలే, అంబేద్కర్ జన జాతరలను జయప్రదం చేయాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు. మంగళవారం ఈసీఐఎల్‌లోని సీఐటీయూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యాలయంలో కేవీపీఎస్ జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ముందుగా పూలే చిత్రపటానికి సంఘం జిల్లా నాయకులు, నిర్మాణ బాధ్యులు చింతల యాదయ్య పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ముఖ్యఅతిథిగా స్కైలాబ్ బాబు మాట్లాడుతూ పూలే, అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఈనెల 15 నుంచి 30 వరకు రాష్ట్ర వ్యాప్తంగా పూలే అంబేద్కర్ జన జాతరలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ దేశంలో కుల వ్యవస్థకు, కుల అసమానతలు, కుల వివక్షకు, అంటరానితనానికి ప్రధాన కారణం మనుధర్మశాస్త్రమన్నారు. మనుధర్మ శాస్త్రాన్ని మట్టుబెట్టాలని బాహటంగా ప్రకటించి, ధైర్యంగా పోరాడిన మహానుభావుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు. నేడు ఆధునిక భారతదేశంలో మతోన్మాదులు, కార్పొరేట్ శక్తులు కలిసిపోయి దేశ సౌర్వభౌమాధికారాలను, రాజ్యాంగ హక్కులను కాల రాస్తున్నారన్నారు. రాజ్యాంగాన్ని మార్చాలనే కుయుక్తులు పన్నుతున్నారని, ఈ విధానాలకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలు పోరాటాలు చేయడమే పూలే అంబేద్కర్‌లకు మనమిచ్చే నివాళి అన్నారు. ఈ సమావేశానికి కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు ఎం కపసాగర్ అధ్యక్షత వహించారు. జిల్లా కార్యదర్శి ఎన్ బాల పీరు, జిల్లా ఉపాధ్యక్షుడు గుంటి లక్ష్మణ్, జిల్లా నాయకులు బాలయ్య మోహన్, నర్సింహ్మా, సత్యనారాయణ, మహేశ్వరి, రాకేష్, రాము పాల్గొన్నారు .

బీసీ రిజర్వేషన్లను పెంచాలని కోటి సంతకాల సేకరణ



నవతెలంగాణ-నాచారం

బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యంగా బహుజన సమాజ్ పార్టీ పనిచేస్తుందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం అనితారెడ్డి అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని మల్లాపూర్ చౌరస్తాలో డీఎస్పీ ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్షులు ఎడ్ల పరమేష్ ఆధ్వర్యంలో బీసీల రిజర్వేషన్లను 27 శాతం నుంచి 52 శాతానికి పెంచాలని కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీసీల జనగణ ప్రకారం రాబోయే ఎన్నికల్లో 60 నుంచి 70 శాతం బీసీలను చట్టసభల్లోకి పంపించేందుకు బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఇప్పటికే ప్రకటించి గడిచిన ఉప ఎన్నికల్లో బీసీ బిడ్డలకు టిక్కెట్ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. టీఎస్పీఎస్సీ కమిషనర్, కమిటీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పార్టీలకు అతీతంగా పాల్గొని సంతకాల సేకరణ చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఇన్చార్జి గౌడ సుదర్శన్, సుల్తాన్, రఘు, రవీందర్ నాయక్, మల్లేష్, అంబేద్కర్, శ్రీహరి, జ్ఞానేశ్వర్, దాసరి రాధా ముదిరాజ్, ప్రవీణ్, అంజి, శివ కష్ణ, మంగ, ప్రభాకర్, సుమన్, సురేష్, ప్రశాంత్, భూపతి వేణు, శాంతమ్మ, ప్రేమలత, స్నేహ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోండి



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

నాగారం మున్సిపాల్టీ రాంపల్లి గ్రామంలోని పీర్ల కొట్టం దగ్గర రోడ్డు కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కీసర సహకార సొసైటీ మాజీ వైస్ చైర్మెన్ రామరం నర్సింహ్మ గౌడ్ అన్నారు. మంగళవారం మున్సిపల్ చైర్మెన్ కౌకుట్ల చంద్రారెడ్డి, కమిషనర్ వాణిరెడ్డిలకు వారు ఫిర్యాదు చేశారు. పీర్ల కొట్టం దగ్గర ప్రతి ఏటా దసరా పండుగ నాడు రావణ దహనం పెద్ద ఎత్తున గ్రామస్తులు నిర్వహిస్తారని రోడ్డు స్థలాన్ని కొందరు వ్యక్తులు కబ్జా చేసి ఇల్లు నిర్మిస్తున్నారని చైర్మెన్ , కమిషనర్ లకు తెలియజేశారు. ఈ మేరకు చైర్మెన్ , కమిషనర్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఇంటి నిర్మాణదారులకు నోటీసులు ఇచ్చి పనులు నిలుపుదల చేస్తామని హామీ ఇచ్చారు.

బండ చెరువు పరిశీలన



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

బండ చెరువును జీహెచ్ఎంసి ఎంటమాలజి అధికారుల బృందం మంగళ వారం సందర్శించింది. బండ చెరువులో గుర్రపు డెక్క వలన దోమల బెడద ఎక్కువైందని వినాయక్‌నగర్ కార్పొరే టర్ క్యానం రాజ్యలక్ష్మి జీహెచ్ఎంసి కమిషనర్ లోకేష్, మేయర్ విజయలక్ష్మికి వినతి పత్రం అందజేసిన సంగతి తెలిసిందే. అందుకు స్పందించిన ఎంటమాలజీ అధికారుల బృందం బండచెరువును సందర్శిం చి పరిష్కార మార్గాలను ఆలోచించారు. చీఫ్ ఎంటమాలజిస్ట్ రాంబాబు, సీనియర్ ఎంటమాలజిస్ట్ దుర్గాప్రసాద్, అసిస్టెంట్ ఎంటమాలజిస్ట్ శ్రీనివాస్ రెడ్డి, సూపర్వైజర్లు రామచందర్, గురుభూషణ్ బండ చెరువు దగ్గరకు వచ్చి పరిష్కార మార్గాలను చర్చించారు. వెంటనే చెరువులో రెండు హిటాచి మిషన్లను, ఒక జెసీబీని పెట్టి గుర్రపు డెక్కను తొలగించే ప్రయత్నం చేస్తామని చెప్పారు. చెరువుని వీక్షించిన చీఫ్ ఎంటమాలజిస్ట్ చెరువు పరిస్థితిని చూసి, అక్కడ కావలసిన ఎస్టిపి ప్లాంట్ గురించి, చెరువు క్లీనింగ్ గురించి కమిషనర్‌తో చర్చిస్తానని చెప్పారు. కరాటే మహేష్ , ప్రెసిడెంట్ నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

'సామాజిక చైతన్యానికి విద్య ఆవశ్యకత'పై సదస్సు



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా సైనిక్ పురి చౌరస్తాలో "సామాజిక చైతన్యానికి విద్య ఆవశ్యకత" అనే అంశంపై సదస్సు జరిగింది. ప్రముఖ విద్యావేత్త కంచె ఐలయ్య , టీపీఎస్ కే కన్వీనర్ జీ రాములు , ప్రముఖ రచయిత్రి జ్యోతి, ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ ఈఆర్పీఎస్ నాయకులు సీహెచ్ నాగేశ్వరరావు, ప్రముఖ సామాజిక నాయకులు ప్రసాద్ బాబు ప్రసంగించారు. సదస్సుకు ముందు పూలే విగ్రహానికి కంచె ఐలయ్య , ఆహ్వానితులు కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళ్లర్పిం చారు. ఈ సదస్సుకు స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్ష వహించారు. సదస్సుకు ప్రారంభ సూచికగా గురజాడ అప్పారావు దేశభక్తి గీతం ప్రారంభ గీతంగా స్ఫూర్తి గ్రూపు బాధ్యులు ఆలపించారు. అనంత రం కంచె ఐలయ్య మాట్లాడుతూ '1820 నాటికి శూద్రులకు చదువు నిషేధించారు. ఈ క్రమంలో పూలేను ఆయన తండ్రి ఏడవ తరగతిలోనే చదువు మాన్పించారు. బాల్య వివాహం కూడా ఆయనకు జరిగింది. అయితే చిన్నతనంలో ఉన్నప్పటికీ ఆయన తన భార్యకు చదువు చెప్పి తీర్చి దిద్దిన సందర్భం అది. అంతేకాదు ఆడపిల్లకు చదువు చెప్పటం అరిష్టం అంటూ కొందరు అతని తండ్రికి చెప్పి మాన్పిం చాలని ప్రయత్నించినప్పుడు, జ్యోతిరావు పూలే, భార్య సావిత్రిబాయి పూలే ఇద్దరూ కలిసి ఇంటి నుంచి బయటకు వచ్చి పూల వ్యాపారం చేశారు. విద్య ఆవశ్యకతను అర్థం చేసుకొని తాను పాఠశాలలు పెట్టడమే కాకుండా మహిళ టీచర్‌గా సావిత్రిబాయి పూలేని తయారుచేసి నిమ్న కులాల బాలికలకు పాఠశాలలో పెట్టి చదివించారు. అనంతరం ప్రజా చైతన్యం కి తమ వంతు కృషి చేస్తామని అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు' అని తెలిపారు. ప్రముఖ రచయిత్రి జ్యోతి మాట్లాడుతూ విద్యాధికులుగా ఉన్నవారు కూడా మూఢనమ్మకాల్లో పోతున్నారని, దానికి వ్యతిరేకంగా నిలబడాలని కోరారు. నాగేశ్వరావు ప్రసాద్ బాబు, శ్రీమన్నారాయణ, నాగయ్య, స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు, సమాచార హక్కు సాధన నాయకులు గగన్ కుమార్ ,ఈసీఐఎల్ డివిజన్ హెడ్, ఓబీసీ నాయకులు శ్రీనివాస్ , కృపా సాగర్, తాడూరి శ్రీనివాస్ , వెంకటసుబ్బయ్య , బీడీఎల్ విజయ్ కుమార్ ప్రముఖ లాయర్ ప్రభుదాసు, ట్రేడ్ యూనియన్ నాయకుల అశోక్ తదితరులు ప్రసంగించారు. స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు జి శివరామకృష్ణ వందన సమర్పణ చేశారు. సమావేశంలో ఆర్ఎస్ఆర్ ప్రసాద్ , బసవ పున్నయ్య , వెంకట్ , కోమటి రవి , కొత్త రామారావు, పూలే విగ్రహం నిర్వహణ నాయకులు, ప్రముఖ లాయర్ భాస్కర్, వంశ రాజ్ మల్లేష్, నాయకులు చంద్రశేఖర్, శ్రీనివాస్, ఉన్నికష్ణ, మహిళా సంఘం నాయకులు చల్లా లీలావతి, శారద, స్ఫూర్తి గ్రూప్ నాయకులు పాషా పాల్గొన్నారు.



'మహిళల అభ్యున్నతికి పూలె దంపతుల కృషి'

నవతెలంగాణ-మల్కాజిగిరి

మహిళల అభ్యున్నతికి కృషి చేసింది పూలే దంపతులని ఐద్వా మల్కాజిగిరి అధ్యక్షురాలు సోమనపల్లి నాగరాని అన్నారు. పూలే జయంతి సందర్భంగా ఆయనకు సీపీఐ(ఎం) అంతయ్య కాలనీ కార్యదర్శి, ఐద్వా మల్కాజిగిరి అధ్యక్షురాలు సోమనపల్లి నాగమణి నివాళ్లర్పించారు. పార్టీ కార్యకర్తలు నర్సమ్మ ,మంజుల, లత, సునంద, విజయలక్ష్మి, బుజ్జమ్మ ,మంజులమ్మ గంగమ్మ, స్వరూప, భీమమ్మ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



బార్ అసోసియేషన్‌లో పూలే జయంతి

నవతెలంగాణ-సిటీబ్యూరో

సికింద్రాబాద్ కోర్టు బార్ అసోసియేషన్‌లో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా పలువురు న్యాయవాదులు ఆయన సేవల్ని కొనియాడుతూ ప్రసంగించారు.బార్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రశేఖర రావు గారు మాట్లాడుతూ పూలే అత్యంత బడుగు బలహీన వర్గాలకు చేసినటువంటి సేవలు అమోఘం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు మహిళా న్యాయవాదులు కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రసంగించారు సికింద్రాబాద్ బారాసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆశా రాజన్న మాట్లాడుతూ పూలే అనుసరించిన విధానాలను మనందరం సైతం అనుసరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు.

PUBLIC NOTICE

The General Public are hereby informed that my Clients Mr.Ch. Naga Surender S/o. Ch. Shatrupulu, R/o. H. No.18-19-56-5c-1, Adarsh Nagar, Siddipet , Medak Dist, and Mr. Tholum Govind Raju, S/o. tholum apparao, R/o.Ho.No.3-67, Old Galgolupdau, Kakinada, East Godaviri Dist. A.P has entered Agreement of Sale dated 04-04-2023 with Mr.Goopu Rayapu Reddy, s/o. Rajapu Reddy, R/o. Mariapuram, Tharigoppulla Village, Narameta Mandal, Warangal Dist, T.S to purchase Open Plot bearing No.64, Admeasuring 266.66 Sq.Yards in Sy.No.272, 273, 273/Part, 273/Part, 279/Part, 279, 285, 286, 287,288, 289, 290 & 292 situated at Dommara Pochampally Village, Dundigal & Gandimaisamma Mandal, Medchal-Malkajgiri Dist.T.S The Boundaries for the said Plot are-**North**: 30' Wide Road, **South**: Plot No.63, **East**: Plot No.61 and **West**: 40, Wide Road That my clients also had paid Advance Seal Consideration for the said Plot (vide Regd. Sale deed No.26662/2006 dated 30-11-2006).

Therefore the General Public are hereby requested that not to enter any type of Agreement/Mortgage/Sale Deed or Cancel the same if the same is entered in respect of above said Plot and the same is not the binding on my Client and such person/s will not get any right or share In the said Plot or contact Our Office Address, otherwise my Clients will not responsible for the same.

తెలంగాణ గ్రేటర్ హైదరాబాద్ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ సంఘం శ్రీ లక్ష్మీ దుర్గ భవన నిర్మాణ కార్మికుల అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం తార్నాక డివిజన్‌లోని లాలాపేట్ లేబర్ అడ్డాలో కార్మికుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆరోగ్య శిబిరాన్ని నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రమాద బీమా పాలసీ అందిస్తుందనీ, ప్రమాదంలో గాయపడిన వారికి ఆర్థిక సాయం కూడా అందిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మి దుర్గ భవన నిర్మాణ కార్మికుల అసోసియేషన్ కమిటీ సభ్యులు మల్లెల శ్రీనివాస్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓయూ సెంటర్ ఫర్ ఉమెన్స్ స్టడీస్ డైరెక్టర్‌గా హిమబిందు

నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం సెంటర్ ఫర్ ఉమెన్స్ స్టడీస్ నూతన డైరెక్టర్‌గా ఓయూ ఫిజిక్స్ అధ్యాపకురాలు డా.పిట్టా హిమ బిందును నియమిస్తూ ఓయూ వీసీ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆమె ఇప్పటి వరకు ఓయూ లేడీస్ హాస్టల్ డైరెక్టర్‌గా విధులు నిర్వహించారు.

14వ సంచికక కోసం దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సిటీబ్యూరో

జూబిలెంట్ భారతీయ ఫౌండేషన్, ఫ్యాబ్ ఫౌండేషన్ వార్షిక పోటీ 2023 సంవత్సరపు భారతదేశ సామాజిక వ్యవస్థాపకవేత్త పురస్కారం 14వ సంచికక కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తుంది. అవార్డు కోసం ప్రవేశ దరఖాస్తు ఈ నెల 30వ తేదీ వరకు ఆమోదించబడుతుంది. ఆసక్తి గల అభ్యర్థులు www.jubilaantbartiafoundation.com అందుబాటులో ఉన్న దరఖాస్తు ఫారమ్‌ను అందజేయవచ్చు. లేదా నింపిన ఫారమ్‌ను jbf.seoy@jubl.com కు ఈ మెయిల్ చేసుకోవచ్చు. 2023 సంవత్సరపు వార్షిక భారతీయ సామాజిక వ్యాపారవేత్త అవార్డు విజేతను ఆగస్టు చివరి వారంలో కొత్త ఢిల్లీలో జరిగే అద్భుతమైన వేడుకలో ప్రముఖ వ్యక్తి ప్రకటిస్తారు.

చిత్తశుద్ధితో పని చేస్తున్న సర్కార్

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని హైదర్నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ రావు అన్నారు. హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హైదర్ నగర్ అలీ తలాబ్ చెరువు వద్ద రూ.1.83 కోట్లతో నిర్మిస్తున్న అలుగు తూము నిర్మాణం, వ్యర్థ నీరు పైప్ లైన్ పనులను ఇరిగేషన్ అధికారులు, జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డ్రైనేజి సమస్య పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామన్నారు. తమ దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం పొంగుతున్న ప్రాంతాల్లో ప్రథమ ప్రాధాన్యతగా పనులు పూర్తి చేస్తామన్నారు. కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు



ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ కాలనీలను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతున్నామన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ విశ్వం, జీహెచ్ఎంసీ ఏఈ రాజీవ్, కాంట్రాక్టర్ శ్రీధర్ రెడ్డి, అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మర్డర్, బంగారం చోరీ కేసుల ఛేదన

నవతెలంగాణ-మేడ్చల్

మండల పరిధిలోని డబిల్ పూర్ గ్రామంలో ఆదివారం జరిగిన హత్య కేసును మేడ్చల్ పోలీసులు ఛేదించారు. మంగళవారం మేడ్చల్ పోలీస్ స్టేషన్‌లో ఏసీపీ సామల వెంకటరెడ్డి కేసు వివరాలను వెల్లడించారు. ఎల్లంపేట గ్రామ పరిధిలోని బనియన్ ట్రీలో మేనేజర్‌గా పని చేస్తున్న షేక్ చాంద్ (28) ఒడిశాలోని కెన్ పులియ,బడ్ బిల్లా మయూర్ బంజ్‌కు చెందిన దారిత్రి సింగ్ (22)ను నెల రోజుల క్రితం అక్కడి నుంచి తీసుకువచ్చి డబిల్ పూర్ గ్రామంలో ఒక ఇల్లు కిరాయికి తీసుకుని వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడు. తను గర్భం దాల్చి షేక్ చాంద్‌ను పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి తీసుకువచ్చింది. ఈ విషయం ఇంట్లో తెలిసి భార్యాభర్తలు మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఇదే క్రమంలో దరిత్రి సింగ్‌ను తన భర్త నుండి దూరం చేయాలని ఉద్దేశంతో షేక్ చాంద్ భార్య పంకిజ తనకు తెలిసిన వ్యక్తులైన అజింషా (22), మందాకిని(22) సహాయం కోరగా వారు అందుకు ఒప్పుకున్నారు. ఆదివారం ఉదయం 11.30 గంటల సమయంలో దరిత్రి సింగ్ ఉంటున్న ఇంటికి అజింషా, మందాకిని ఇద్దరు స్కూటీపై వెళ్లి మందాకిని ఎవరు ఇంట్లోకి రాకుండా బయట కాపలా ఉండగా అజింషా



దరిత్రి సింగ్ చేతులను వెనుకకు కట్టేసి టవల్ తో గొంతు నులిమి హత్య చేసినట్లుగా పోలీసులు తెలిపారు.కాగా విచారణ పూర్తయినందున నిందితులను రిమాండ్ కు తరలిస్తున్నట్లుగా తెలిపారు.

పోలీసుల అదుపులో డ్రైవర్

ఇంటి యజమాని తాళం పగలగొట్టి సుమారు 11 తులాల బంగారాన్ని దోచుకెళ్లిన కారు డ్రైవర్ గ్యారా రమేష్‌ను అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించినట్టు మేడ్చల్ జోన్ ఏసీపీ సామల వెంకటరెడ్డి మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. గౌడవెల్లి గ్రామ పరిధిలోని సాకేత్ విల్లాసులో ఉంటున్న బియస్ యన్ ఎల్ విశ్రాంత ఉద్యోగి ఈనెల 8వ తేదీన వారి స్వగ్రామం వెళ్లి తిరిగి ఇంటికి వచ్చి చూడగా తాళాలు పగలకొట్టి బీరువాలో ఉన్న బంగారు ఆభరణాలు చోరికి గురయ్యాయని గమనించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు స్వీకరించిన మేడ్చల్ పోలీసులు ఇంటి యజమాని లేని సమయంలో విల్లాలోకి ఎవరు ఎవరు వచ్చారని విచారణ చేసి సిసి పుటేజ్ ఆదారంగా దొంగను గుర్తించి అదుపులోకి తీసుకుని తమదైన శైలిలో విచారించగా నిందితుడు గ్యారా రమేష్ ఇంటి యజమాని వద్దే కారు డ్రైవరుగా తోటమాలిగా పని చేస్తు అదును చూసుకొని దొంగతనం చేశానని ఒప్పుకొన్నాడని విచారణలో తెలిపినట్లు ఏసిపి చెప్పారు. నిందితుడు గ్యారా రమేష్ వద్ద నుండి 107.7 గ్రాముల బంగారం, వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు ఏసిపి వెల్లడించారు. ఈ సందర్భంగా కేసును ఛేదించిన పోలీసులకు రివార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐ రాజశేఖర్ రెడ్డి,డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ కృష్ణ ప్రసాద్, ఎస్సైలు నర్సింహా గౌడ్, సత్యనారాయణ, రఘురాం, ఏఎస్ఐ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

'బానిసత్వ కుల వ్యవస్థను నిర్మూలన చేసిన పూలే'

నవతెలంగాణ-జవహర్‌నగర్



బానిసత్వంచ కులవ్యవస్థను నిర్మూలన చేసి విద్యా బుద్ధులు నేర్పి పేదల జీవితాల్లో జ్యోతిరావు పూలే వెలుగులు నింపారని మేయర్ మేకల కావ్య అన్నారు. మంగళవారం కార్పొరేషన్ కార్యాలయంలో పూలే చిత్రపటానికి వారు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కమిషనర్ రామలింగం, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, కార్పొరేటర్లు, కోఆప్షన్‌సభ్యులు, మున్సిపల్ ఆర్వో ప్రభాకర్ యాదవ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రవాణాశాఖను సందర్శించిన చిరంజీవి

- స్వాగతం పలికిన ఆర్టీవో రాంచందర్

నవతెలంగాణ-సిటీబ్యూరో



మెగాస్టార్ చిరంజీవి మంగళవారం ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయాన్ని సందర్శించారు. తన వ్యక్తిగత నూతన వాహనం టాయోటా వెల్ఫైర్ రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన ఆయన్ను ఖైరతాబాద్ ఆర్టీవో ఎల్.రాంచందర్ ఘన స్వాగతం పలికారు. అనంతరం మెగాస్టార్ చిరంజీవి కొత్త వాహనం సంబంధించిన రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఆర్టీవో ఎల్. రాంచందర్ దగ్గరుండి నిబంధనలకు మేరకు పూర్తి చేశారు. ఈ సందర్భంగా రవాణాశాఖ అధికారులు మెగాస్టార్ చిరంజీవి వాహనానికి టీఎస్09 జీబీ 1111 నంబర్ కేటాయించారు. మెగాస్టార్ చిరంజీవి ఆర్టీఏ కార్యాలయానికి వచ్చిన విషయం తెలుసుకున్న ఆయన అభిమానులు పెద్దఎత్తున అక్కడికి తరలివచ్చారు. వెంటనే అప్రమత్తమైన రవాణాశాఖ సిబ్బంది, ఆయన వ్యక్తిగత భద్రతా సిబ్బంది అభిమానులను కంట్రోల్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐ శ్రీనుబాబు, ఏవో పద్మావతి, సీనియర్ అసిస్టెంట్ కళ్యాణ్, మంజులా, వాణి, ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

'కుల నిర్మూలన కోసం పోరాడిన మహనీయుడు పూలే'



నవతెలంగాణ-కాప్రా

కుల మతాల నిర్మూలన కోసం పోరాడిన సామాజిక తత్వవేత్త పూలే అని ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి అన్నారు. జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాల సందర్భంగా చర్లపల్లి ఈసీ నగర్ సీనియర్ సిటిజన్స్ భవనంలో అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే పోరాటాలు, సమాజం కోసం చేసిన ఉద్యమాల చరిత్రపై సత్యశోధన పేరుతో ప్రదర్శించిన నాటకాన్ని ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బాల్య వివాహాల మూలంగా కలిగే అనర్థాల పట్ల ప్రజలలో చైతన్యం తీసుకొచ్చేందుకు మహాత్ముడు చేసిన కృషి ఎనలేనిది అన్నారు. సామాన్యులు బడుగు బలహీన వర్గాలు బానిసత్వం అణచివేతల పట్ల ఆయన చేసిన పోరాటాన్ని ప్రజలకు నాటక ప్రదర్శన రూపకం ద్వారా వివరించిన తీరు ఆకట్టుకుందని చెప్పారు. ఈసీ నగర్ సంక్షేమ సంఘం, వయోవద్ధుల సంఘం, కాలనీ కుటుంబాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



నాచారం : మల్లాపూర్ ఎలిఫెంట్ చౌరస్తాలో పూలే విగ్రహానికి ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్, మాజీ ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బండారి లక్ష్మారెడ్డి, ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాగిడి లక్ష్మ రెడ్డి, సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, కార్పొరేటర్లు పన్నాల దేవేందర్ రెడ్డి, జెర్రిపోతుల ప్రభుదాస్, బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ కార్పొరేటర్లు శ్రీనివాస్ రెడ్డి, గొల్లూరి అంజయ్య, మల్లాపూర్ బీసీ ఐక్యవేదిక నాయకులు కేశవరం ఆంజనేయులు, కటార్ల భాస్కర్, రాజు గౌడ్, రాపోలు సతీష్, నెమలి అనిల్, పీజీ సుదర్శన్, వాసుదేవ్ గౌడ్, మారుతీ రావు, మహేష్ గౌడ్, శీతల వీరస్వామి, కుంటి కృష్ణ, ఉమేష్ గౌడ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



పూలే జయంతి ఉత్సవాలు నాచారం డివిజన్ బీజేపీ అధ్యక్షులు మల్క ప్రకాష్ ఆధ్వర్యంలో హెచ్ ఎంటీ బస్టాప్ వద్ద ఘనంగా నిర్వహించారు. బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయక్, జిల్లా నాయకులు పోతగాని గోపాల్ గౌడ్, రాగిరి మోహన్ రెడ్డి, హనుమంతు బీదర్, రవికాంత్, ఉప్పల్ మహిళా కన్వీనర్ అనిత రెడ్డి, నాయకులు చంద్రమౌళి, నవీన్, ఉదయ్ కిరణ్, భూపతి యాదవ్, దయా గౌడ్, గోపి, రాజిరెడ్డి, ప్రతాపరెడ్డి, అభిషేక్ గౌడ్, మంజుల వాణి, వరలక్ష్మి, వెంకటేష్, పాల్గొన్నారు.

ఎర్రకుంటలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ పాల్గొని పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మేకల ముత్యంరెడ్డి, సత్యనారాయణ, జంగం



అశోక్, గద్ద నర్సింగరావు, నక్క నగేష్, బిక్షపతి, ఆశన్న శంకర్, గద్ద క్రాంతి కిషోర్, చంద్రశేఖర్, కట్టబుచ్చి గౌడ్, పాల్గొన్నారు.

ఉప్పల్ నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఈదులకంటి రాజు గౌడ్ ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలను నాచారం కల్లు కంపౌండ్ వద్ద నిర్వహించారు. ఉప్పల్ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి దోమల శ్రీనివాస్ పద్మశాలి, ఫసి యుద్దీన్, శంకర్ గౌడ్, రాజు గౌడ్, జూపల్లి రాజు, తుంగ తిరుపతి, పొన్నాల మహేందర్, సదానందం, విజయ్, గద్ద క్రాంతి కిషోర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



కాప్రా : సైనిక్‌పురి చౌరస్తాలో పూలే జయంతి వేడుకల్లో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి తాడూరి శ్రీనివాస్, చర్లపల్లి కార్పోరేటర్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

కుషాయిగూడలో మహాత్మ జ్యోతిరావు పూలే, అంబేద్కర్ విగ్రహాలను ఏర్పాటు చేస్తామని కుషాయిగూడ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ బీ బ్లాక్ అధ్యక్షుడు సింగిరెడ్డి సోమశేఖర్



రెడ్డి స్పష్టం చేశారు. కుషాయిగూడలో పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ మల్లాపూర్ డివిజన్ నాయకుడు లంబు శ్రీనివాస్ గౌడ్, చల్లా ప్రభాకర్, జీకే కష్ణ, అనిల్, గోపాల్ యాదవ్, బాల నరసింహ శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



మీర్పేట్ హెచ్. బి కాలనీ డివిజన్ వార్డు కార్యాలయంలో మాజీ కార్పొరేటర్ ,డివిజన్ అధ్యక్షుడు గుండారపు శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి ఆయనను శాలువతో సత్కరించి, కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కాసం మహిపాల్, నవీన్ గౌడ్, నవీన్, శివకుమార్, మోహన్ ,బాలరాజు , మల్లారెడ్డి, శివకుమార్, రాజు, రాజశేఖర్ , భాగ్యమ్మ, కష్ణవేణి, అలివేలు, కొమరమ్మ పద్మ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ ఏఎస్ రావు నగర్‌లో పూలే విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. మల్కాజిగిరి పార్లమెంట్ అధ్యక్షులు కందికంటి అశోక్ కుమార్ గౌడ్, రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి టిజికే మూర్తి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి దూడల సాంబమూర్తి గౌడ్, ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు తిక్క



ప్రకాష్ రెండో డివిజన్ అధ్యక్షులు నాగభైరవ సాంబశివరావు, ప్రధాన కార్యదర్శి దేవినేని శ్రీనివాస్, టీఎన్ఎస్ఎఫ్ శివానంద చిన్న బాబు పద్మా గౌడ్, మల్కాజిగిరి నాయకులు గోపి ఒగ్గు శేఖర్,బిక్షపతి పాల్గొన్నారు.



కంటోన్మెంట్ : కంటోన్మెంట్ ఒకటో వార్డు న్యూ బోయిన్ పల్లిలో బీసీ చైతన్య వేదిక కార్యాలయంలో పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా బోయిన్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మెన్ హారిక ఆనంద్ బాబు గౌడ్, బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్, బానుక మల్లికార్జున్ హాజరయ్యారు. బీసీ సీనియర్ నాయకులు అరుణ్ యాదవ్, బీసీ ప్రజా చైతన్య వేదిక కూకట్ పల్లి నియోజకవర్గం అధ్యక్షుడు పిట్ల రాజు ముదిరాజ్, కంటోన్మెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు ఓం ప్రకాష్ యాదవ్, బీజేపీ నాయకులు బి.ఎన్. శ్రీనివాస్, బీజేపీ కంటోన్మెంట్ ఓబీసీ మోర్చా వెంకట్ చారి తదితరులు ఉన్నారు.



నేరేడ్‌మెట్ : ఆల్వాల్‌లో తెలంగాణ జన సమితి ప్రధాన కార్యదర్శి దయాకర్ అధ్యక్షతన పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పవన్, మనోజ్, విష్ణు, వాసు, రవి, నరేష్, భరత్ పాల్గొన్నారు.

మీర్‌పేట్ : మీర్ పేట్ చౌరస్తా, బాలాపూర్ పూలే విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్ లాల్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఐక్యవేధిక నాయకులు దాసరి బాబు, డిసిసి అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి పాల్గొన్నారు.



విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన

నవతెలంగాణ-కంటోన్మెంట్



రోడ్డు భద్రత నియమాలు అందరూ పాటించాలని బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఏసీపీ శంకర్ రాజు అన్నారు. మంగళవారం ఎస్ఐ సీహెచ్ జ్యోతి, చక్ర ధార్ లతో కలిసి బోయిన్‌పల్లి సీతారాంపూరి కాలనీలో ఉన్న సెంట్ పీటర్ హైస్కూల్లో విద్యార్థులకు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మైనర్ డ్రైవింగ్ , స్టాప్ లైన్, రాంగ్ రూట్, ట్రిబుల్ రైడింగ్, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తే ఎలాంటి సమస్యలు వస్తాయి అన్న విషయాన్ని గురించి వివరించారు .వాహనాలు నడిపించే వారు కచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్, ఫిట్నెస్ సర్టిఫికెట్ కలిగి ఉండాలి అన్నారు. హెల్మెట్ ధరించాలని సూచించారు. మైనర్ డ్రైవింగ్ చేస్తే తల్లి దండ్రులు జైలుకు వెళ్లవలసి వస్తుందని హెచ్చరించారు. 250 మంది విద్యార్థులు, స్కూల్ సిబ్బంది పాల్గొని వారి సందేహాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కరెస్పాండెంట్ హల్ఫోన రెడ్డి, ప్రిన్సిపల్ సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

పూలే విగ్రహానికి ఎమ్మెల్యే నివాళ్లు



నవతెలంగాణ-కాప్రా

కాప్రా డివిజన్ సైనిక్ పురి చౌరస్తాలో పూలే విగ్రహానికి ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి పూలమాలవేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు స్వర్ణ రాజు, సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, జేరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, పాజ్జూరి పావని మణిపాల్ రెడ్డి, గుండారపు శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సుడుగు మహేందర్ రెడ్డి, కాసం మహిపాల్ రెడ్డి , బేతాళ బాలరాజు, పెద్దాపురం కుమారస్వామి, రామచంద్ర గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, మొగులయ్య పాల్గొన్నారు

'ఆంగ్ల మధ్యమంతోనే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారు'

- ప్రొఫెసర్ కంచె ఐలయ్య

నవతెలంగాణ-జవహర్ నగర్



ఆంగ్ల మధ్యమం విద్యతోనే ప్రతీ ఒక్కరు ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని, మహాత్మ జ్యోతిరావు పూలే అందరికీ ఆదర్శప్రాయుడలని సామాజిక శాస్త్రవేత్త ప్రొఫెసర్ కంచె ఐలయ్య అన్నారు. మంగళవారం కార్పొరేషన్ లోని అంబేద్కర్ చౌరస్తాలో మహనీయుల ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మండల సురేందర్ ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ విద్య ద్వారానే బలహీనవర్గాలు, సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని పూలే నమ్మారని చెప్పారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడారు. మేయర్ మేకల కావ్య, డిప్యూటీ మేయర్ , కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, ఎసైలు నాగరాజుగౌడ్, అనిల్ కుమార్ కురుమ, రాజకీయ పార్టీల అధ్యక్షులు, కుల, ప్రజా సంఘాల నాయకులు పూలేకు నివాళులర్పించారు.

పూలేకు టీడీపీ ఆధ్వర్యంలో నివాళ్లు



నవతెలంగాణ-కాప్రా

సైనిక్‌పూరి లోని పూలే విగ్రహానికి టీడీపీ తెలంగాణ కార్యదర్శి నీరుకొండ సతీష్ బాబు, నిరుపేదల సంఘం అధ్యక్షులు మల్లేష్ వంశరాజ్, ప్రముఖ న్యాయవాది యాట భాస్కర్, రైతు సంఘం నాయకులు మచ్చ పాండుగౌడ్, టీఎన్‌టీయూసీ ప్రోగ్రాం కమిటీ కార్యదర్శి పసల ప్రసాద్, తెలుగు యువత మల్కాజిగిరి పార్లమెంటు అధ్యక్షులు సాయి నాగార్జున, తెలుగు యువత ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్షులు హేమంత్ కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి శివ, అధికార ప్రతినిధి సురేష్ ముదిరాజ్, కార్యనిర్వాహక కార్యదర్శి బోళ్ళ వెంకటేష్, కార్యదర్శి ప్రదీప్, సీనియర్ నాయకులు గోబేరు రమేష్, గొట్టిపాటి వెంకటేశ్వరరావు రవీందర్ తదితరులు నివాళ్లర్పించారు.

నవతెలంగాణ
ఎల్బీనగర్
బుధవారం 12 ఏప్రిల్ 2023

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-సంతోష్ నగర్



ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల, డివిజన్ కార్పొరేటర్లు కలిసి 100 కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్దిదారులకు మంగళవారం పంపిణీ చేశారు. సైదాబాద్ మండలం, అంబర్ పేట మండలం ఓల్డ్ మలక్ పేట నియోజకవర్గం పరిధిలోని కమల్ నగర్,మూసనగర్,రసూల్ పురా, కలాదేరా, అజంపురా, శంకర్ నగర్ వాహిద్ నగర్ ఓల్డ్ మలక్పేట్ పల్టాన్ అక్బర్ బాగ్ కాలనీకి చెందిన కుటుంబాలకు చెక్కులను అందజేశారు. మలక్‌పేట నియోజకవర్గం స్థానిక నాయకులు, ఎంఐఎం నాయకులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన శంభీపూర్ క్రిష్ణ

నవతెలంగాణ-దుండిగల్



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని దుండిగల్ మున్సిపాల్టీ పరిధిలోని శంభీపూర్ లోని కమ్యూనిటీ హాల్‌లో మంగళవారం కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ప్రారంభించారు. అనంతరం కంటి వెలుగు శిబిరంలో కంటి పరీక్షలు చేసుకున్న వృద్దులకు కండ్ల అద్దాలను అందచేసారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ఉచితంగా కండ్ల వైద్య పరీక్షలు జరిపించి కళ్ళ అద్దాలను అందించి, మెరుగైన సేవలను అందిస్తున్నారన్నారు. కౌన్సిలర్ సాయి యాదవ్, పాక్స్ డైరక్టర్ అర్కల జీతయ్య, నాయకులు సుంకరి సత్తయ్య, బండల వెంకటేష్, ఎరోల్ల పెంట య్య శ్యామ్ రావు, శంభీపూర్ యాదగిరి, క్యాసారం వీరేశం, క్యాసారం మల్లేష్, సత్యనారాయణ, బస్వా నర్సింహ, శ్రీశైలం యాదవ్, జీ.మల్లేష్, సుంకరి వినోద్, అర్కల వెంకటేష్, బండల మురళి, డా.రాకేష్, మరియు వైద్య మున్సిపల్ సిబ్బంది, గ్రామ ప్రజలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



తోఫా పంపిణీ

నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్. బి కాలనీ డివిజన్ లోని కష్టా నగర్ మజీద్- ఈ- మహమ్మదీయ మసీద్‌లో రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి హాజరై తోఫాను ముస్లిం సోదరులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముస్లిం సోదరులు రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకునేందుకు తోఫా అందజేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కాసం మహిపాల్, నాయకులు సుఖేందర్ రెడ్డి, మల్లారెడ్డి, శివకుమార్, రాజు, మసీద్ అధ్యక్షులు అయాజుద్దీన్, ఖాన్, సలీం, మనం అబ్దుల్ రహీం అజ్మరి ఆఫీజ్, జాకీర్ అలీ , జాన్ బాషా, బషీద్, రఫీక్ హుమార్, షరీఫ్ ,ఫయాజ్ ఇంతియాజ్,ముస్లిం సోదరులు, మహిళలు ,బి ఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మనువాదం పై పోరాడటమే పూలేకు నిజమైన నివాళి

- గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీరాం నాయక్

నవతెలంగాణ-ముషీరాబాద్



మనుస్మృతి పై పోరాడటమే జ్యోతిరావు పూలే కు నిజమైన నివాళి అని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీరాం నాయక్ అన్నారు. మంగళవారం సామాజిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సుందరయ్య పార్కు వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జాన్ వెస్లీ స్కైలాబ్ బాబు, చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ ఎం వి వెంకటరమణ, ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి అబ్బాస్ ముఖ్య అతిథులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆర్ శ్రీరాం నాయక్ మాట్లాడుతూ వేల సంవత్సరాలుగా ఎస్సీ ,ఎస్టీ, బలహీన వర్గాల ప్రజలను శూద్రులుగా ముద్ర వేసి వారికి సమాన అవకాశాలను నిరాకరించి అణిచివేతకు గురిచేయాలని మనుస్మృతిలో స్పష్టంగా రాశారని ఆవేదన వ్యక్తం చేశారు. అటువంటి దుర్మార్గమైన మనుస్మృతి కి వ్యతిరేకంగా 150 సంవత్సరాల క్రితమే మహాత్మ జ్యోతిరావు పూలే అనేక ఉద్యమాలు నిర్వహించారని అన్నారు. కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ రిజర్వేషన్లను రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి దళిత బహుజనులు ఐక్య పోరాటాలు నిర్వహించాలన్నారు. చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ మేకపోతుల వెంకటరమణ మాట్లాడుతూ భారత రాజ్యాంగం స్థానంలో మనుస్మృతి ని ప్రవేశపెట్టేందుకు బిజెపి, ఆర్ఎస్ఎస్ వంటి సంస్థలు తీవ్ర ప్రయత్నాలు ప్రారంభించాయని అన్నారు.ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి అబ్బాస్ మాట్లాడుతూ వేల సంవత్సరాలుగా శూద్ర కులాలను అంటరానితనం పేరుతో బడి ,గుడి ల్లోకి రానీయకుండా అణచివేసే మనువాద భావజాలానికి వ్యతిరేకంగా పోరాడటమే మహాత్మ జ్యోతిరావు పూలే కిచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు ఎం.దశరథ్, మిరియం వెంకటేశ్వర్లు, రాజు,గిరిజన సంఘం హైదరాబాద్ సౌత్ జిల్లా నాయకులు ఆంగోత్ కృష్ణా నాయక్, చిన్నాశ్రీను,ఆర్.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పార్క్ స్థలాల కబ్జాపై కలెక్టర్‌కు పిర్యాదు

నవతెలంగాణ-బడంగ్‌పేట్



బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న అల్మాస్ గూడ విశాఖ నగర్ కాలనీకి సంబంధించిన పార్కు స్థలం కబ్జా చేసిన విషయంపై మూడోసారి కలెక్టర్ పిర్యాదు చేయడం జరిగిందని బీజేపీ రాష్ట్ర యువ మర్చా కార్యవర్గ సభ్యులు రామిడి శూరకర్ణ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నాలుగు నెలలుగా అనేకసార్లు మున్సిపల్ కమిషనర్‌కు, కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు టౌన్ ప్లానింగ్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఈ విషయాన్ని కలెక్టర్ దష్టికి తీసుకెళ్లడంతో వారు వెంటనే స్పందించి కమిషనర్‌కు ఫోన్ చేసి వెంటనే పార్కు స్థలంలో ఏదైతే నిర్మాణం జరిగిందో నిర్మాణాన్ని పూర్తిగా నేల మట్టం చేయాలని ఆదేశాలు జారీ చేశారన్నారు. అదేవిధంగా అల్మాస్గూడ లోని మొత్తం అన్ని పార్కుల వివరాలు ఇవ్వవలసిందిగా వాటి పరిరక్షణకు కార్పొరేషన్ నుంచి ఇప్పటివరకు మీరు ఏం చేశారు వాటిపై మూడు రోజుల్లో రిపోర్ట్ ఇవ్వాల్సిందిగా, మిగతా పార్కులు కబ్జా అయి ఉంటే వెంటనే చర్యలు తీసుకోవాల్సిందిగా కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు.

భూ భాధితుల సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయాలి

- మంత్రి కేటిఆర్‌కు సీనియర్ జర్నలిస్టు కలుకూరి రాములు వినతి

నవతెలంగాణ-బోడుప్పల్



మేడిపల్లి మండలం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో గత నాలుగు సంవత్సరాలుగా ఎదుర్కోంటున్న సమస్యను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కార్పొరేషన్ కాలనీ సంక్షేమ సంఘాల సమాఖ్య (ఫెడరేషన్) ముఖ్య సలహాదారుడు, సీనియర్ జర్నలిస్టు కలుకూరి రాములు రాష్ట్ర మంత్రి కేటీఆర్‌ను మంగళవారం తెలంగాణ భవన్ లో కలిసి వినతిపత్రం సమర్పించారు. దాదాపు 50 సర్వే నెంబర్ల పరిధిలోని నాలుగు వందల ఎకరాలలో ముప్పై, నలబై సంవత్సరాల క్రితం లేఅవుట్ లు చేస్తే పేద,మధ్య తరగతి ప్రజలు కొనుగోలు చేయడం జరిగిందన్నారు. కాని ఇప్పుడు తాజాగా అట్టి లేఅవుట్ ల పరిధిలో భూములు వక్ఫ్ బోర్డు కు సంబంధించిన భూములంటు ఎలాంటి క్రయ విక్రయాలు జరుగకుండా రిజిస్ట్రేషన్లు నిలిపి వేశారని చెప్పారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపి సమస్యను పరిష్కరించాలని కొరారు.



జ్యోతిరావు పూలే జయంతి

నవతెలంగాణ-ఘట్కేసర్

మహాత్మ జ్యోతిరావు పూలే ఆడహక్ కమిటీ కన్వీనర్ లిబర్ల దేవేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతిని ఘట్కేసర్ మున్సిపల్ లోని డా.అంబెడ్కర్ కూడలి వద్ద నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఘట్కేసర్ మున్సిపల్ చైర్మెన్ లిముల్లి పావని జంగయ్య యాదవ్ పాల్గొని పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మున్సిపల్ వైస్ చైర్మెన్ పలుగుల మాధవరెడ్డి ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, ఘట్కేసర్ మాజీ సర్పంచ్ అబ్బాసాని యాదగిరి యాదవ్, కౌన్సిలర్లు లిబర్ల శశికళ ముదిరాజ్, కడపొల్లా మల్లేష్, కుతాడి రవీందర్ , ఎస్ కె జహంగీర్, మేకల పద్మారావు, ఎన్ఎఫ్‌సీ నగర్ మాజీ సర్పంచ్ మేడబోయిన వెంకటేష్ ముదిరాజ్ ,మైసమ్మ గుట్ట చైర్మెన్ మామిల్ల చిత్తారి యాదవ్ ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర నాయకులు డా.మీసాల మల్లేష్ ,బీజేపీ నాయకులు కంభం లక్ష్మరెడ్డి పాల్గొన్నారు

పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి



నవతెలంగాణ-మల్కాజిగిరి

డివిజన్లలో చేస్తున్న పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కార్పొరేటర్ వై. ప్రేమకుమార్ అధికారులకు సూచించారు. మంగళవారం ఈస్ట్ ఆనంద్ భాగ్ డివిజన్ పరిధిలోనీ సత్య రాఘవేంద్ర కాలని సత్తి రెడ్డి నగర్ కాలని ఏరియాలలో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ అధికారులు అస్సోసియేషన్ సభ్యులు కలిసి నాలా ను పరిశీలించారు. నాలా సమస్య పరిష్కారానికి ప్రొపోజల్స్ సిద్ధం చేయాలని తెలిపారు. ఎప్పటికప్పుడు నాలా క్లినింగ్ చేయా లని అధికారులకు సూచించారు. కార్యక్రమం లో ఈఈ లక్ష్మణ్,డీఈ లౌక్య,ఏఈ శ్రీకాంత్, వర్క్ ఇన్స్పెక్టర్ రజినీకాంత్,నాయకులు బాబు,సత్యనారాయణ,సంపత్ రావు, కిషోర్ కాలని వాసులు బాల్వంత్ రెడ్డి, అశోక్, లక్ష్మి ఆనంద్, ఉదయ్, శ్రీనివాస్,రెడ్డి తదితరులు పాల్గొన్నారు,

బలహీన వర్గాల అభ్యున్నతివాది పూలే

నవతెలంగాణ- సరూర్ నగర్



ఆర్కేపురం డివిజన్‌లో బీఆర్ఎస్ నాయకుడు పగడాల ఎల్లయ్య ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ హాజరై పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి వెంకటేష్ గౌడ్, నాయకులు రామాచారి, నేలకొండ శ్రీనివాస్ రెడ్డి, కొండ శ్రీనివాస్, సాజీద్, దుబ్బాక శేఖర్, శ్రీనివాస్, ముచ్చింతల జగన్, శ్రీరాములు, పబ్బు శేఖర్, అనురాధ, యాదమ్మ, బండారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

నవతెలంగాణ-నాగోల్



నాగోల్ డివిజన్‌లో జరుగుతున్న పనులను, జరగాల్సిన పనులకు తగిన నిధులను వెంటనే మంజూరు చేసి త్వరగా పూర్తి చేయాలని కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ నాథ్ యాదవ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం నాగోల్ డివిజన్‌లో నెలకొన్న పలు సమస్యలు ,అభివద్ధి పనులపై జరిగిన అధికారుల సమీక్ష సమావేశంలో కార్పొరేటర్ పాల్గొన్నారు.జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ పంకజ్, డిప్యూటీ కమిషనర్ మారుతి దివాకర్, ఈఈ రమేష్ బాబు ,ఏఈ చంద్రశేఖర్ రెడ్డిలు పాల్గొన్న ఈ సమీక్ష సమావేశంలో కార్పొరేటర్ మాట్లాడుతూ నాగోల్ డివిజన్‌లో పేరుకుపోయిన సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. వివిధ కాలనీలలో జరుగుతున్న సీసీ రోడ్ల నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని, నాగోల్ చెరువులో పేరుకుపోతున్న పూడికను తొలగించాలని, అదేవిధంగా పరిసర కాలనీలకు దోమల బెడద లేకుండా చెరువు చుట్టూ దోమల మందులను పిచికారీ చేయాలని ఆదేశించారు. భవిష్యత్తులో వర్షాలను దష్టిలో పెట్టుకొని డ్రయినేజీ పనులను ప్రజలకు ఇబ్బందులు కలగకుండా త్వరితగతినపూర్తి చేయాలని వారు కోరారు. సకాలంలో పని చేయని కాంట్రాక్టర్లకు నోటీసులు ఇచ్చి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు.

న్యాక్‌కు విశ్వకర్మ అవార్డు

నవతెలంగాణ-సిటీబ్యూరో



నిర్మాణ నైపుణ్య అభివృద్ధి అచీవ్‌మెంట్ విభాగంలో న్యాక్‌కు విశ్వకర్మ అవార్డు దక్కింది. 14వ సీఐడీసీ విశ్వకర్మ అవార్డుల ప్రదానోత్సవంలో భాగంగా 'నిర్మాణ నైపుణ్యం అభివృద్ధికి అచీవ్‌మెంట్ అవార్డు'కు నేషనల్ ఆకాడమీ ఫర్ కన్‌స్ట్రక్షన్ (న్యాక్) సంస్థను ఎంపిక చేసింది. న్యూఢిల్లీలోని ఐకార్ కన్వెన్షన్ సెంటర్‌లో పార్లమెంటరీ వ్యవహారాలు, సాంస్కతిక శాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ ఈ అవార్డును ప్రదానం చేశారు. కన్‌స్ట్రక్షన్ ఇండస్ట్రీ డెవలప్‌మెంట్ కౌన్సిల్ (సీఐడీసీ) అనేది భారతీయ నిర్మాణ పరిశ్రమతో సంయుక్తంగా 1996 సంవత్సరంలో నిర్మాణ పరిశ్రమ అభివద్ధి మండలి భారత ప్రభుత్వ ప్రణాళికా సం ఘం ఆమోదంతో (సీఐడీసీ)ని ఏర్పాటు చేసింది. ప్రస్తుతం నీతి ఆయోగ్ విలీనం చేయబడిన సీఐడీసీ సొసైటీ, వార్షిక విశ్వకర్మ అవార్డులను దేశ నిర్మాణంలో సహాయం చేయడానికి నిర్మాణ పరిశ్రమకు ఉన్నత ప్రమాణాలను సష్టించడం వంటి అంశాలలో పరిశ్రమలను వ్యక్తులు, సంస్థల కషి విజయాలను గుర్తించి ఈ అవార్డులు ప్రోత్సహించే ఒక సంస్థ. తెలంగాణలో న్యాక్ గత సంవత్సరంలో 21,240 మంది వ్యక్తులకు నిర్మాణ సంబంధిత శిక్షణా కార్యక్రమాలను నిర్వహించి, వారిలో చాలా మంది యువతకు ప్రయివేటు పరిశ్రమలో ఉపాధి అవకాశాలు కల్పించింది. 2023 సంవత్సరానికి భారతదేశం అంతటా ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందుకున్న ఏకైక నైపుణ్యాన్యాభివద్ధి సంస్థ న్యాక్. ఈ ప్రతిష్టాత్మక అవార్డును న్యాక్ సంస్థ అందుకోవడం గర్వించదగ్గ విషయం అని న్యాక్ సంస్థ డైరెక్టర్ జనరల్ కె. భిక్షపతి అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాక్ సంస్థ డైరెక్టర్ శాంతి శ్రీతోపాటు తదితర డైరెక్టర్లు పాల్గొన్నారు.

పూలేకు నివాళ్లు



నవతెలంగాణ-బడంగ్‌పేట్

బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో డిప్యూటీ మేయర్ ఇబ్రమ శేఖర్ తన ఛాంబర్ పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. మున్సిపల్ కార్పొరేషన్ కో ఆప్షన్ సభ్యులు రఘునందనా చారి ఉన్నారు.

చైతన్య పురికి మంగళవారం వచ్చిన ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌ను కార్పొరేటర్ రంగా నర్సింహ గుప్తా కలిసి సన్మానించారు.
నవతెలంగాణ-ఎల్బీనగర్



ఫూలేకు నివాళి



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మహాత్మ జ్యోతిరావు ఫూలే జయంతి సందర్భంగా మంగళవారం సైనిక్‌పురిలోని ఆయన విగ్రహానికి పలువురు పూలమాలవేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ మల్కాజిగిరి పార్లమెంటు అధ్యక్షుడు నందికంటి అశోక్ కుమార్ గౌడ్, రాష్ట్ర నాయకులు టీజీ కే మూరి,వగ్గ చంద్రశేఖర్ రావు, కరణం గోపి, గుంటి భీంరాజ్, బిక్షపతి గౌడ్, బుర్ర రాజు గౌడ్, సాంబ మూర్తి గౌడ్, రమేష్, కొమరయ్య, కూతాడి మల్లేష్, టీక్క ప్రకాష్, లక్ష్మణ్, శివ నరేష్, వెంకటేష్ రవి, తదితరులు పాల్గొన్నారు.

నేడు కేజీఆర్ కళాశాలలో జాతీయ సమ్మేళనం

- కేజిఆర్ కళాశాల చైర్మెన్ గోవింద్ రెడ్డి

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

నాగారం మున్సిపాల్టీ రాంపల్లి గ్రామంలోని కేజిఆర్ కళాశాలలో బుధవారం సూక్ష్మ చిన్న పరిశ్రమలపై జాతీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు కళాశాల చైర్మెన్ గోవింద్ రెడ్డి తెలిపారు . మంగళవారం కేజిఆర్ కళాశాలలో ఆయన మాట్లాడుతూ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగము వారు ఉస్మానియా విశ్వవిద్యాలయం విభాగంతో కలిసి సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమలు దేశ అభివద్ధిలో వాటి పాత్ర మీద జాతీయ సమ్మేళనం కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామన్నారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ , ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్టర్ , బాసర త్రిబుల్ ఐటీ ఆర్‌జీయుకేటీ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ వివిధ విశ్వవిద్యాలయ ప్రతినిధులు పరిశోధన పత్రాలను సమర్పిస్తారని తెలియజేశారు. ఈ సమ్మేళనంలో సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల సమస్యల పరిష్కార సమస్యలపై చర్చలను నిర్వహిస్తామని చైర్మన్ గోవింద్ రెడ్డి తెలిపారు

కాప్రా సర్కిల్ మల్లాపూర్ డివిజన్ పరిధి లోని జే ఎన్ ఎన్ యు ఆర్ ఎమ్ -ఫేస్ వన్ లో నివాసముంటున్న ప్రజల మంచినీటి సమస్యను తీర్చడంటూ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి కి వినతి పత్రం అందజేశారు. స్థానిక కంటెస్టడ్ కార్పొరేటర్ కటార్ల భాస్కర్ మాట్లాడుతూ.. ' ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కు కేటాయించిన నాటి నుంచి నేటి వరకు మంచినీటి సౌకర్యాన్ని కల్పించక పోగా మోటర్లు వినియోగించుకున్న విద్యుత్ బిల్లు లక్షలలో ఉందంటూ అధికారులు ఉన్న కనెక్షన్ ను తొలగించి నీటి సరఫరా ని బంద్ చేశారు. ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, జలమండలి, మున్సిపల్ అధికారుల చుట్టూ చెప్పులు అరిగిపోయేలా తిరిగిన మా గోడు పట్టించుకునే వారు లేరు' అని తెలిపారు. సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు.

నవతెలంగాణ-నాచారం

అంతర్జాతీయ నదీ తీరాలలో మా నడక శైలి ఆసక్తికరం

- ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కే.వీ రమణ

నవతెలంగాణ-కల్చరల్

అంతర్జాతీయ నదీతీరాలలో మా నడక సంపుటిలో నర్మదా రెడ్డి భాష శైలి ఆసక్తి కరం గా ఆద్యంతం చదివిస్తుందని ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కే.వీ రమణ అభినందించారు. శ్రీత్యాగరాయ గాన సభ లోని కళా సుబ్బారావు కళా వేదిక పై మానస ఆర్ట్స్ థియేటర్స్ నిర్వహణలో మంగళ వారం నర్మదా రెడ్డి రచించిన అంతర్జాతీయ నదీ తీరాలలో మా నడక సంపుటి ఆవిష్కరణ సభ జరిగింది. ముఖ్య అతిథి గా డాక్టర్ రమణ పాల్గొని సంపుటి ని అవిస్కరించి మాట్లాడారు. నర్మద తన సహచరుడు ఇంద్ర రెడ్డి తో కలసి 150 దేశాలు పర్యటించి వారి అనుభవాలు ఆకట్టుకునేవిధంగా రాసారని అన్నారు. అధ్యక్షత వహించిన ప్రముఖ విద్యా వేత్త డాక్టర్ వాడ్రేవు చిన వీరభద్రుడు మాట్లాడుతూ ప్రపం



చంలో ని ఏడు నదీ తీరాల విశేషాలు తెలుగు వారికి పరిచయం చేసిన నర్మద జాతికి గొప్ప సేవ చేశారన్నారు. జర్నలిస్ట్ జయ సూర్య సంపుటి ని విశ్లేషించారు. సంఖ్యా శాస్త్ర వేత్త దైవజ్ఞ శర్మ పాల్గొన్న సభ లో నర్మద తన సంపుటి ని భర్త కు లాంఛనంగా అంకితమిచ్చారు. రఘుశ్రీ నిర్వహణ లోఉగాది పురస్కారాలు ప్రముఖులకు బహుకరించారు



జ్ఞాన యాత్ర కరపత్రాన్ని ఆవిష్కరించిన మంత్రి కొప్పుల ఈశ్వర్

నవతెలంగాణ - బాలానగర్

డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ 125 అడుగుల విగ్రహ ఆవిష్కరణ జయంతి సంద్భంగా, నూతన సచివాలయానికి డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ పేరును నామకరణం చేసినందుకు రాష్ట్ర ముఖ్య మంత్రి కేసీఆర్‌కు మాల మాదిగ ప్రజా సంఘాల ఫ్రంట్ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం నేతలు మాట్లాడుతూ ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న, డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ జయంతి జ్ఞాన యాత్ర ఈనెల 13న 2వేల మందితో లోయర్ ట్యాంక్ బండ్ డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ విగ్రహం దగ్గర నుంచి 125 విగ్రహం వరకు జరుగుతుందని, అనంతరం కేక్ కట్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల రాష్ట్ర, జాతీయ అద్యక్షులు ఇటుక రాజు మాదిగ , చెరుకు రాంచందర్ మాల, బీఎన్. రమేశ్ మాదిగ, కనక రాజు మాదిగ, పి. బలవంతరావు, బూదాల బాబూ రావుమా దిగ, రావుల విజయ్ కుమార్ మాల, నల్లాల కనకరాజు, సత్యనారాయణ, వెంకటేష్ మాల, ఐలయ్య బుషన్ తదితరులుపాల్గొన్నారు.



ఈస్ట్ ఆనంద్ బాగ్ 139 వ డివిజన్‌లో కస్తూర్బా నగర్, కష్ణానగర్ హాత్ సే హాత్ జూడో యాత్రలో కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు నందికంటి శ్రీధర్ హాజరై ముందుగా పూలేకు నివాళ్లర్పించారు. అనంతరం కాంగ్రెస్ శ్రేణులతో కలిసి గడప గడపకు వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు, కంటెస్టడ్ కార్పొరేటర్ ఉమేష్ సింగ్, బి బ్లాక్ అద్యక్షుడు వెంకటేష్ యాదవ్, సూర్య ప్రకాష్, బి కే శ్రీనివాస్, బుచ్చిబాబు, వేణు, మాజీద్, అంతోని, అన్వర్, ముక్తార్, మణికంఠ, వాయిద్, జీడి శ్రీనివాస్ గౌడ్, గుత్తి రామచందర్, వి శ్రీనివాస్ గౌడ్, సిరిగిరి నర్సింగ్ రావు, పోల్కం వెంకటేష్, జీవన్ రెడ్డి, కే రాములు, వినోద్ యాదవ్, వంశీ ముదిరాజ్, ముజిబ్, సానాది శంకర్, అశోక్ రెడ్డి, చంద్రశేఖర్, పవన్, కష్ణ గౌడ్, రోజా రమణి, రజిని, ఆశ, మాధవి, ప్రభ తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-మల్కాజిగిరి

కుల గణన చేసేందుకు బీజేపీ భయపడుతోంది



- ప్రొఫెసర్ సూరజ్ మండల్

నవతెలంగాణ-ముషీరాబాద్

సామాజిక న్యాయంలో భాగంగా ఆయా వర్గాల ప్రజల దామాషా వివరాలు తెలిస్తే.. రాజ్యాధికారానికి దగ్గరవుతారనే ఉద్దేశ్యంతోనే బీసీ కుల గణన చేపట్టేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భయపడుతోందని ఢిల్లీ యూనివర్శిటీ ప్రొఫెసర్ సూరజ్ మండల్ అన్నారు. అగ్ర కులాలకు అనుకూ లంగా ఉండేందుకే ఇడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తీసుకొచ్చారని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. వివిధ రాజకీయ, సామాజిక సంస్థలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ ఆవిర్భావ సభ బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మంగళ వారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీపీ మండల్ మనువడు, ఢిల్లీ యూనివర్శిటీ ప్రొఫెసర్ సూరజ్ మండల్ మాట్లా డుతూ రిజర్వేషన్ల కేటగిరిలలో ఈడబ్ల్యూఎస్ కంటే వెనుకబడిన వర్గమైన ఓబీసీలకు ఆదాయ పరిమితిలో ఎందుకు అతి తక్కువ కటాఫ్ విధించారని ప్రశ్నించారు. మండల్ కమిషన్ సిఫార్సులు అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మండల్ కమిషన్ సిఫార్సులను అమలు చేస్తున్న వీపీ సింగ్ ప్రభుత్వాన్ని బీజేపీ గద్దె దించినట్టు గుర్తు చేశారు. రామమందిరం నిర్మాణం కోసం బీసీలు అనేక మంది కృషి చేస్తే, రామ మందిరం ట్రస్ట్ మాత్రం ఒక్క బీసీ కూడా ఎందుకు లేరని బీజేపీని నిలదీశారు. తమిళనాడు సీఎం స్టాలిన్ నాయకత్వంలో ఏర్పాటు కానున్న సామాజిక న్యాయం కూటమికి మద్దతు పలకాల ని సూచించారు. మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి మాట్లాడుతూ బీజేపీ ప్రమాదకరమైన పార్టీ అని అన్నారు. దేవుడు వ్యక్తిగత అంశమైనప్పటికీ, మతాన్ని జోడించి రాజకీయాలు చేయడం చాలా డేంజర్ అన్నారు. ఫ్రంట్ కన్వీనర్ బొంగు ప్రసాద్ గౌడ్ అధ్యక్షత వహించిన ఈ సభలో చైర్మన్ ప్రొఫెసర్ మురళీ మనోహర్, ప్రొ. తిరుమలి, నాయకులు అంసోల్ లక్ష్మణ్, దాస్రారాం నాయక్, దండి వెంకట్, డాక్టర్ వినయ్ కుమార్, చామకూర రాజు, కేవీ గౌడ్, ప్రభంజన్ యాదవ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్



పెద్ద అంబర్ పేట మున్సిపల్ కుం ట్లూ ర్ ,పాపయ్య గూడలోని గుడిసెలు ప్రాంతంలో మంగళవారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను స్థానిక కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి హాజరైన సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి లు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికై, స్త్రీ సామాజిక సాధికారత మార్పుకోసం, సంఘ సంస్కర్త, సామజిక విప్లవ పునాదులు వేసిన మహా నాయకులు జ్యోతిరావు పూలే అన్నారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సామిడి శేఖర్ రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీర్ హరిసింగ్ నాయక్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వేణుగోపాల్ చారి, మండల కార్యవర్గ కౌన్సిల్ సభ్యులు యేశాల నర్సింహా, పొన్నాల యాదగిరి, కేతరాజు నర్సింహా,దాదిమల్ల నారాయణ, దాసరి ప్రసాద్, కాటి అరుణ, వట్టి నవనీత, చిలుకూరి పుల్లయ్య, అల్లెంకి వెంకటేష్, దూపం నిరంజన్,నారాయణ రెడ్డి,సక్రు నాయక్, సుభద్ర, శ్రీదేవి, సుజాత దేవమ్మ, వెంకన్న, వెంకటేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.



రాజశేఖర్ రెడ్డిని సన్మానించిన తేజ పాల్ సి

నవతెలంగాణ-కంటోన్మెంట్

బీఆర్ఎస్ సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా మల్కాజ్గిరి పార్లమెంట్ ఇన్‌చార్జి రాజశేఖర్ రెడ్డి నియమితుడు కావటం పట్ల ఏడో వార్డు బి ఆర్ఎస్ అధ్యక్షుడు తేజ్ పాల్ ఆనందాన్ని వ్యక్తం చేశారు. మంగళవారంరాజశేఖర్ రెడ్డి క్యాంపు కార్యాలయంకి వెళ్లి కార్యకర్తలతో రాజశేఖర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు . ఆయన మాట్లాడుతూ సమర్ధవంతుడైన రాజశేఖర్ రెడ్డిని ఇన్చార్జిగా పెట్టడం పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు సమావేశంలో కార్యక్రమంలో మూర్తి శ్రీధరన్ బుజ్జి జయమ్మ తరుణ్ జయశ్రీ మీనాక్షి తదితరులు పాల్గొన్నారు

విదేశాల్లో ఉన్న సొంత గ్రామస్తుడికి ఆర్థిక సాయం

- మానవత్వం చాటుకున్న గుర్రం శ్రీధర్ రెడ్డి

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

మనసున్న మహారాజు అనే మాట గుర్రం శ్రీధర్ రెడ్డికే వర్తిస్తుందని చెప్పుకోవాలి. తాను విదేశాల్లో ఉన్నా సొంత ఊరు కీసర గ్రామంలో ఏ సమస్య ఉన్న ముందు వరుసలో ఉండి సహాయం చేసే ఆపద్బాంధవుడు ఆయన. ఊర్లో ఉన్నప్పుడు ఎంతోమందికి సహాయం చేసే ఆయన వ్యక్తిగత పనులపై విదేశాలకు వెళ్లినా తన సేవా కార్యక్రమం ఆపలేదు. ఆయనే గుర్రం శ్రీధర్ రెడ్డి .మరోసారి తన మానవత్వం చాటుకున్నారు. డప్పు పోచయ్య గత రెండు రోజులుగా హాస్పిటల్ లో ఉన్నాడు హాస్పటల్ ఖర్చుల కోసం రూ. 10,000 విదేశాల నుండి గోరంటి ప్రవీణ్‌కు శ్రీధర్‌రెడ్డి పంపారు. నేరుగా కుటుంబ



సభ్యులకు ఇవ్వడం జరిగింది. ఈ మేరకు ఆయన చేసిన సహాయానికి ఎల్లప్పుడు రుణపడి ఉంటామని బాధిత కుటుంబ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ పార్టీ మండల మీడియా సెల్ అధ్యక్షులు గోరంటి ప్రవీణ్, యూత్ నాయకులు రిక్కీ సాయి తదితరులు పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం శంభీపూర్ లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన పూలే జయంతి వేడుకల్లో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుండిగల్

పుస్తకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

నవతెలంగాణ-సంతోష్ నగర్



కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానం స్థల పురాణము భక్తులకు తెలియజేయు సంకల్పం తో ఆలయ ధర్మకర్త పద్మాల శంకర్ ఆర్థిక సహకారం అందించగా పుస్తక రూపంలో ప్రచురించిన పుస్తకాన్ని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన అర్చకులు, సిబ్బంది ఆయనను శాలువతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాస శర్మ, చైర్మెన్ పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్, ధర్మకర్తలు మొరిశెట్టి శ్రీనివాస్, చేగోని మల్లేష్ గౌడ్, నర్రే శ్రీనివాస్, చలమల యాదిరెడ్డి, సిరిపురం రాజు, చేగొని అశోక్ గౌడ్, చోలాకార అనిత, పద్మాల శంకర్ ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.